జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 203 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందే

**రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి పాటించాలి**

**తెలంగాణలో స్థానికత అంశంపై సుప్రీం స్పష్టత**

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత తెలుగు రాష్ట్రాల్లో పదే పదే స్థానికతకు సంబంధించిన కేసులు వస్తూనే ఉన్నాయి. తాజాగా మరోసారి సుప్రీంకోర్టుకు వ్యవహారం వెళ్లగా తెలంగాణలో స్థానికత అంశంపై సర్వోన్నత న్యాయస్థానం క్లారిటీ ఇచ్చింది. తెలంగాణలో స్థానికత మిగతా 2లో..

## పారాక్వాట్ డైక్లోరైడ్‌పై నిషేధం

**గడ్డిమందుపై కేంద్రం కీలక నిర్ణయం**

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి మిగతా 2లో..

# ‘సర్’పై స్పష్టత ఇవ్వాలి

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
- కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోంది
- మోదీ, షాల వైఖరితో ప్రజాస్వామ్యానికి ముప్పు
- పలురాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాల వెనుక అక్రమాలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఫైర్
- నెక్లెస్‌రోడ్‌లో కాంగ్రెస్ నేతల భారీగా నిరసన



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇందులో టీపీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణపై స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మిగతా 12లో..




# అభివృద్ధికి మోకాలడ్డు

- రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించడం లేదు
- గుజరాత్ వర్సెస్ దేశం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు
- ఆర్‌ఆర్‌ఆర్‌కు టెండర్లను కేంద్రం అడ్డుకుంటుంది
- మొత్తం నిధులు మోదీ గుజరాత్‌కు మళ్లిస్తున్నారు
- డీలిమిటేషన్ తో చిన్న రాష్ట్రాలకు నష్టం తప్పదు
- మేం పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు..
- నాణ్యమైన విద్య అందించడమే మొదటి ప్రాధాన్యత
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపకల్పన
- నేను అసెంబ్లీ కంటే ఎక్కువగా జైలుకే వెళ్ళాను
- కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డిగా పరిస్థితి మారింది
- రాజకీయ పరిణామాలను బట్టి కాంగ్రెస్‌లో చేరా..

**‘ది కాంక్లేవ్ 2026’లో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

"రాష్ట్ర విభజన తర్వాత నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉండడంతో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ప్రాధాన్యం తగ్గిపోయింది. మీరు మంచి నాయకుడు, మీరు చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేస్తే తెలంగాణలో ఇబ్బంది అని ప్రజలు చెప్పారు. దాంతో నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నాను. తెలుగుదేశం కేంద్రంలో ఎన్డీఏతో ఉంది. ఏపీలో ఎన్డీఏ ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. నేను రెండింటితో పోరాడాల్సి ఉంది. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ తో పాటు నా శ్రేయోభిలాషులు కాంగ్రెస్‌లో ఉన్నారు. రాష్ట్రంలో 2014 ఎన్నికల తర్వాత పోటీ కేసీఆర్, రేవంత్ మధ్య పోటీగా మారింది. ఆయన నన్ను అనేక సార్లు జైలుకు పంపారు. నేను అసెంబ్లీకి కన్నా జైలుకే ఎక్కువ సార్లు పోయా. హుల్ గాంధీని కలిసిన తర్వాత 15 నిమిషాలు మాట్లాడాం. ఆ రోజే ఆయన నా నాయకుడి అని నిర్ణయించుకున్నా. రాహుల్ గాంధీకి ఎటువంటి వ్యక్తిగత అజెండాలు లేవు. ఆయనకు దేశమే ముఖ్యం. నేను విద్యార్థి సంఘంలో ఉన్నా. చంద్రబాబు నాయుడు పార్టీలో ఉన్నా దేశం, రాష్ట్రం కోసం ఏదైనా చేయాలనుకున్నా" - రేవంత్ రెడ్డి, సీఎం

తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించడం లేదని, ఆర్‌ఆర్‌ఆర్‌కు టెండర్ల సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దిల్లీలో అస్సాం ప్రతిదిన్ మీడియా నెట్‌వర్క్ నిర్వహిస్తున్న ‘ది కాంక్లేవ్ 2026’లో పాల్గొన్న సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నార్త్ వర్సెస్ సౌత్ కాదు గుజరాత్ వర్సెస్ దేశం అన్నట్లుగా ఉందని విమర్శించారు. యూపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ నిధులు గుజరాత్‌కు మళ్లిస్తున్నారని ఆరోపించారు. డీలిమిటేషన్‌లో జనాభా మేరకు సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు మేలని చిన్న రాష్ట్రాలకు నష్టమని తెలిపారు. తాము పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని పేర్కొన్నారు. పేదల ఓటు హక్కు తొలగించడానికే ఎస్ఐఆర్ తీసుకొచ్చారని, 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారని రేవంత్ ఆరోపించారు. బ్రిటిషర్లు సైమన్ కమిషన్ తెచ్చినట్లు ఈసీని మోదీ వాడుకుంటున్నారని ఆక్షేపించారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని, దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని మిగతా 2లో..



## రీసర్వేతోనే

# భూసమస్యలకు చెక్..

- తొలి దశలో జిల్లాకు 70 గ్రామాలల్లో రీసర్వే
- భూసమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం
- వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి
- భూభారతిపై వనపర్తి కలెక్టరేట్‌లో సమీక్ష

దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. భూముల హద్దులు, పాత రికార్డుల్లో తప్పులు, సాదాబైనామాలు, అబాది ఆస్తులు వంటి సమస్యలకు సమగ్ర భూ సర్వే ద్వారా పరిష్కారం చూపవచ్చని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే కీలక మార్గమని ఆయన పేర్కొన్నారు. వనపర్తిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిగతా 12లో..

### మెట్రో కారిడార్-6 అలైన్‌మెంట్, డిజైన్లలో మార్పులు!

పాతబస్తీలో ప్రతిపాదిత మెట్రో కారిడార్–6లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మెట్రో అలైన్‌మెంట్, డిజైన్లలో అధికారులు మిగతా 2లో..



## నిరుద్యోగులకు

# తీపికబురు

**వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్**

**గత నాలుగు నియామక పరీక్షలకు రీషెడ్యూల్**

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక అప్డేట్ ఇచ్చింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన నియామక పరీక్షల తేదీలను ప్రకటించింది. మొత్తం 4 రకాల పోస్టులకు సంబంధించిన పరీక్షలను అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలోనే జరుగుతాయని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. హైదరాబాద్ నుంచి సోమవారం రోజున ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ప్రెస్‌నోట్ విడుదల చేశారు. మిగతా 12లో..



## ఖాళీ అయిన ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం

- దానంపై అనర్హత వేటుపై వచ్చిన స్పష్టత
- అసెంబ్లీ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ విడుదల




ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి త్వరలో ఉప ఎన్నికలు రానున్నాయి. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయిందని ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అసెంబ్లీ కార్యదర్శి తిరుపతి ఖైరతాబాద్ స్థానంపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇటీవల హైకోర్టు దానం నాగేందర్‌పై మిగతా 2లో..

## పేదల భూములు

# కొల్లగొట్టే కుట్ర

- బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో అరాచకం
- భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- బహదూర్‌గూడలో రైతులతో కేటీఆర్ భేటీ



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్‌కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు. రాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, మిగతా 2లో..

## సీఎంగా తొలిసారి సిరిసిల్లకు రేవంత్ రెడ్డి..

- ఈనెల 30న సిరిసిల్లలో భారీ బహిరంగ సభ
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- రూ.345.78 కోట్ల పనులకు సిఎం శ్రీకారం

తెలంగాణ రాజకీయాల్లో సిరిసిల్ల ఇప్పుడు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఈనెల 30వ తేదీన సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి సిరిసిల్లకు రావడం ఒకవైపు అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించనుండటం మరోవైపు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో విద్య, ఆలయ అభివృద్ధి, పరిపాలనా మౌలిక వసతులు, మహిళా సాధికారత, నేతన్నల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు ఉన్నాయి. సిరిసిల్లకు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా సుమారు రూ.345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మిగతా 2లో..



# సంపాదకీయం

## మళ్ళీ యుద్ధం తప్పదా!?

ఇరాన్ - అమెరికా మధ్య యుద్ధానికి ఇప్పట్లో ముగింపు పలికే ఆనవాళ్ళు కనిపించట్లేదు. ఇరుదేశాల మధ్య కొన్ని ఏళ్లుగా సాగుతున్న యుద్ధం ప్రపంచ మానవాళిపై తీవ్ర ప్రభావం చూపింది. అటు పలు దేశాల ఆర్థిక పరిస్తితిపైనా తీవ్రమైన ప్రబావం పడింది. ఇక చమురు ధరలు ఆకాశాని అంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో అప్పుడప్పుడు ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పందం అంటూ పలుమార్లు చర్చలు జరిగినా అవి సతఫలితాల వైపు నడవలేదు. ఇది సరిపోదూ అంటూ మళ్లీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరింత అగ్గిరాసే విధంగా వ్యాఖ్యలు చేసి ప్రపంచాన్ని మరింత భయందోళనలోకి నేట్టేసాడు. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై జరుగుతున్న సైనిక చర్యల్లో అమెరికా త్వరలోనే విజయం సాధిస్తుందని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందే ఇరాన్‌పై మరోసారి సైనిక దాడి జరిగే అవకాశం ఉందని తెలిపారు. అయితే, ఆ దాడి ఎప్పుడు జరుగుతుందనే విషయంపై ట్రంప్ స్పష్టత ఇవ్వలేదు. పీజీఏ టూర్ ప్రెసిడెంట్స్ కప్ సందర్భంగా ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడిన ట్రంప్.. యుద్ధం ముగిసిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. యుద్ధం ప్రారంభానికి ముందు ఉన్న స్థాయికి ధరలు తిరిగి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను సంపాదించకుండా అడ్డుకోవడమే అమెరికా ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్‌ను ప్రస్తావిస్తూ.. ఇరాన్‌పై సైనిక ఒత్తిడితో పాటు ఆర్థిక ఆంక్షలను కూడా అమెరికా కొనసాగిస్తోందన్నారు. అమెరికా ఇప్పటికే సైనికంగా విజయం సాధించిందని, అయినప్పటికీ తమ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇరాన్ ఆర్థిక పరిస్థితిపై కూడా ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ద్రవ్యోల్బణం భారీ స్థాయికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, సైన్యం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అమెరికా వ్యాఖ్యలకు భిన్నమైన వైఖరిని వెల్లడించారు. అమెరికాతో మరోసారి యుద్ధం జరిగితే ఎదుర్కొనేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. భారీ స్థాయి, వినాశకరమైన యుద్ధాన్ని ఎదుర్కొనే సామర్థ్యం తమకు ఉందని పేర్కొన్నారు. అయితే ఇరాన్ యుద్ధానికే పరిమితం కావాలని కోరుకోవడం లేదని అరాఘ్చి స్పష్టం చేశారు. దౌత్యానికి, శాంతి ప్రయత్నాలకు తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. జాతీయ ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, స్తంభింపజేసిన ఇరాన్ నిధులు, ఆస్తులను విడుదల చేయడం, చమురు విక్రయాలకు అనుమతి ఇవ్వడం వంటి అంశాలపై ఇరాన్ తన డిమాండ్లను వెల్లడించింది. జూన్‌లో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణలోనూ ఇవే అంశాలు ఉన్నాయని అరాఘ్చి తెలిపారు. అయితే అనంతరం ఇరుపక్షాల దాడులతో ఆ ఒప్పందం అమలు నిలిచిపోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ట్రంప్ వైపు నుంచి సైనిక ఒత్తిడి కొనసాగుతుండగా.. ఇరాన్ మాత్రం యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమని చెబుతూనే, దౌత్య మార్గాలకు కూడా అవకాశం ఉందని సంకేతాలు ఇస్తోంది. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ ప్రతిపాదించిన ఏడు రోజుల రోడ్‌మ్యాప్‌ను అమెరికా తిరస్కరించిన నేపథ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అమెరికాతో యుద్ధం పునఃప్రారంభమైతే ఎదుర్కొనేందుకు ఇరాన్ పూర్తిగా సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తెలిపారు. అదే సమయంలో నిజమైన దౌత్యానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరోవైపు, ఈ వారం ఇరాన్‌తో మరిన్ని చర్చలు జరిగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇరాన్ విమానయాన రంగంపై అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ టెహ్రాన్ ఇమామ్ ఖొమేనీ అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్‌లో మధ్యప్రాచ్య చమురు ఎగుమతులు రోజుకు 12.8 మిలియన్ బ్యారెళ్లకు పెరిగినట్లు రాయిటర్స్ నివేదించింది. అయితే యుద్ధానికి ముందు స్థాయితో పోలిస్తే ఇవి ఇంకా తక్కువే. హోర్ముజ్‌లో సరఫరాలు పెరగడంతో చమురు ధరలు కూడా పైకి కదిలాయి. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ మంత్రి ఇటామర్ బెన్-గ్విర్ పాలస్తీనా ఖైదీపై చేసిన వ్యాఖ్యలు కూడా వివాదానికి దారితీశాయి. ఏది ఏమైనా ట్రంప్ లో మార్పు కలిగి యుద్ధ విరమణ దిశగా ఆలోచనలు చేయాలని నిపుణులు కోరుకుంటున్నారు.

## ఖాళీ అయిన ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం

మొదటిపేజీ తరువాయి..

అనర్హత వేటు వేయడం తెలిసిందే. 2024 ఏప్రిల్ నుంచి దానం ఎమ్మెల్యేగా అనర్హుడిగా హైకోర్టు స్పష్టం చేయగా, సుప్రీంకోర్టులోనూ ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఓ పార్టీ గుర్తుపై గెలిచిన వ్యక్తి మరో పార్టీ గుర్తుపై పోటీచేయడంతో అనర్హత వేటు వేసినట్లు కోర్టులు తమ తీర్పులో స్పష్టం చేశాయి. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న దానంను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఫిరాయింపు పిటిషన్లు వచ్చాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లు విచారించిన తెలంగాణ హైకోర్టు దానం నాగేందర్ ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అనర్హుడు అని తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ నుంచి నెగ్గిన ఆయన కాంగ్రెస్ నుంచి బీఫారం పొంది పోటీ చేసినట్లు గుర్తించింది. దాంతో 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే దానం నాగేందర్ ఎమ్మెల్యేగా అనర్హుడని స్పష్టం చేసింది. తాజాగా అదే తేదీ నుంచి ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ లోని ఆర్టికల్ 191(2) లోని పేరాగ్రాఫ్ 2 (1)(ఖ) కింద దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అనర్హుడిగా పేర్కొంటూ హైకోర్టు సెప్టెంబర్ 18న తీర్పిచ్చింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(ఎస్ఐఆర్) పూర్తయ్యాకే బై ఎలక్షన్ ఉంటుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. సర్ ప్రక్రియ ప్రకారం నవంబరు 9న ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. దీంతో నవంబరు మూడో వారం నుంచి వచ్చే ఏడాది మార్చి తొలివారం లోపు ఎప్పుడైనా ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో 90 వేల మంది ఓటర్లకు ఎన్నికల అధికారులు వివరాల్లో తేడాలున్న కారణంగా నోటీసులు ఇచ్చారు. నోటీసులకు సరైన సమాధానాలను ఇవ్వకపోతే భారీగా ఓట్లు గల్లంతయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మెట్రో కారిడార్-6 అలైన్‌మెంట్, డిజైన్లలో మార్పులు!

మొదటిపేజీ తరువాయి..

స్వల్ప మార్పులు చేయనున్నారు. గతంలో కొన్ని క్లిష్టమైన ప్రాంతాల్లో ఆస్తులను సేకరించలేమని భావించారు. దానికి అనుగుణంగానే అలైన్‌మెంట్‌ను రూపొందించారు. కానీ అలాంటి ఆస్తులను సైతం యాజమానులతో మాట్లాడి వారిని ఒప్పించి ఇటీవల హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ స్వాధీనం చేసుకుంది.దీంతో అలైన్‌మెంట్‌ను తక్కువ ఖర్చుతో మళ్లీ రూపొందించే (ఆప్టిమైజేషన్) బాధ్యతలను ఏదైనా ఏజెన్సీకి అప్పగించాలని మెట్రో ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఇటీవల సీల్డ్ కొటేషన్లను కోరుతూ హెచ్ఏఎంల్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట మార్గంలో గతంలో ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌లో 30కి పైగా పోర్టర్లు ఏర్పాటు చేసేలా డిజైన్‌ను రూపొందించారు. రోడ్డు డివైడర్ ప్రాంతంలో పిల్లర్లు వేయలేని చోట, మలుపుల వద్ద ఈ పోర్టర్ల నిర్మాణాన్ని ఇంజినీర్లు ప్రతిపాదించారు. దీంతో ప్రాజెక్ట్ వ్యయం భారంగా మారింది. ఈ నేపథ్యంలో ఆప్టిమైజేషన్ టెండర్ దక్కించుకున్న సంస్థ అలైన్‌మెంట్ కోసం కొత్త ప్లాన్లను ఇవ్వనుంది. హైదరాబాద్ మెట్రో రైలును విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం భావించినప్పటికీ ఎల్ అండ్ టీ కంపెనీ ముందుకు రాకపోవడంతో ప్రభుత్వమే పూర్తి వాటాను కొనుగోలు చేసి విస్తరణకు ప్రయత్నాలు చేసింది.

# పేదల భూములు కొల్లగొట్టే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫొటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలని రైతులకు సూచించారు.

బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి ఉంటే వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను తమ దృష్టికి తీసుకురాలేదని చెప్పారు. నాడు ఎమ్మెల్యేకు పూర్తి పెత్తనం ఇవ్వడంతో సమస్య వేరే వాళ్ల దృష్టికి రాలేదని పేర్కొన్నారు.ట్టాలు ఇప్పించకపోతే రాళ్లతో కొట్టాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారని, ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారని.. ఇప్పుడు ఎవరిని కొట్టాలని కేటీఆర్ నిలదీశారు. మంచి పనులు చేస్తే రేవంత్ రెడ్డి పాట పెట్టుకుంటారని, మూడేళ్లు అయినా ట్యాంక్ బండ్ వద్ద కేసీఆర్ పాటలు మార్మోగుతున్నాయన్న కేటీఆర్, పైసలు ఇస్తే పాటలు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. సీఎం, హైడ్రాకు పెద్దల భూములు, ఇండ్లు కనిపించవని, పేదలపై మాత్రమే ప్రతాపం చూపుతారని ఆరోపించారు. కేఎల్ఆర్, బలరాం నాయక్, వివేక్ భూములు కనిపించడం లేదా అని అడిగారు.ఫార్మాసిటీ భూములు వెనక్కు ఇస్తామన్న కాంగ్రెస్ మోసం చేసిందని, ఫ్యూచర్ సిటీలో ఎవరైనా పెట్టుబడులు పెడితే నష్టపోతారని జాగ్రత్త అని కేటీఆర్ మరోమారు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అవుతారని, ఎమ్మెల్యేగా కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా బహుదూర్ గూడ రైతులకు పట్టాలు ఇప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బహదూర్ గూడ భూములపై కార్తిక్ రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు వెళ్లారని, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ తరపున సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.బహదూర్ గూడ రైతులకు న్యాయం చేయాలని ఇంద్రారెడ్డి హయాం నుంచి ప్రయత్నం చేస్తూ వారికి అండగా ఉంటున్నామన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డేగల నుంచి పిల్లలను కాపాడుకుంటున్నట్లు రైతులను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై గతంలోనే కేసీఆర్‌తో మాట్లాడి ఉంటే సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని, తిమ్మాపూర్‌లో అదే తరహాలో రైతుల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్న సబిత అక్కడ తమకు గజం భూమి ఉందా? చూపుతారా? అని ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నాడు కేసీఆర్ హయాంలో మంజూరు చేసిన ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేశారని నిలదీశారు.కేసీఆర్ వచ్చిన తర్వాత బహదూర్ గూడ రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఉన్న రోడ్లు పనికి రావని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి కొడంగల్‌కు సీఎం నేరుగా వెళ్లేందుకు రోడ్డు కోసం వెయ్యి ఎకరాలు కావాలా అని ఆక్షేపించారు. బుల్లెట్ ట్రైన్ కోసం అవసరం ఉన్నంత భూమి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పట్టా భూములు తీసుకుంటే చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని, కానీ 200 - 300 గజాలు అంటే ఊరుకునేది లేదని సబిత ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

## సీఎంగా తొలిసారి సిరిసిల్లకు రేవంత్ రెడ్డి..

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వేములవాడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. పెద్దూరులో సుమారు 18 ఎకరాల్లో నిర్మించనున్న ఈ విద్యా సముదాయంలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు వసతి, తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్, క్రీడా సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, ల్యాబ్‌లు, డైనింగ్ హాళ్లు, క్రీడా సదుపాయాలు, ఐటీ మౌలిక వసతులు కల్పించనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కూడా సీఎం రేవంత్ పర్యటనలో కీలకంగా ఉండనున్నాయి. ఆలయ విస్తరణ, మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, సైట్ డెవలప్‌మెంట్, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ పనులు, షాపింగ్ కాంప్లెక్స్, రోడ్ల నిర్మాణం వంటి పనులకు సంబంధించిన 26 పనులకు రూ.99.40 కోట్ల అదనపు నిధులను ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. దీంతో ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మంజూరైన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరాయి. జిల్లాలో పరిపాలనా మౌలిక వసతుల విస్తరణలో భాగంగా కొత్త ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడలో ఆర్డీవో కార్యాలయాలు, పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణాలు ఇందులో ఉన్నాయి. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, అనుబంధ యూనిట్ల నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టనున్నారు. ఇక.. సిరిసిల్ల అంటేనే చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమ. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో నేతన్నల అంశానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. చేనేత, పవర్‌లూమ్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే ఉద్దేశంతో 'నేతన్న బజార్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ముఖ్యంగా సిరిసిల్లలో పవర్‌లూమ్‌లపై ఉత్పత్తి అయ్యే పెట్టీకోట్, పాలియెస్టర్ వస్త్రాలకు మార్కెట్ కల్పించడమే దీని ఉద్దేశంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ ప్రాజెక్టుకు తుది మంజూరు, వ్యయం ఇంకా ఖరారు కాలేదని అందుబాటులో ఉన్న వివరాలు సూచిస్తున్నాయి. ఇదే సమయంలో నేతన్నలకు బకాయిలు, వస్త్ర ఆర్డర్లు, బతుకమ్మ చీరల పథకం వంటి అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్ల బకాయిలు మిగిలాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లకు వస్త్ర ఆర్డర్లు ఇచ్చిందని ఆయన చెబుతున్నారు. రేవంత్ పర్యటనకు ముందు కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాయడంతో సిరిసిల్ల పర్యటనకు రాజకీయ కోణం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని.. అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్లు, ఎంత విస్తీర్ణం, ఎవరి పేర్లపై భూములు ఉన్నాయో ప్రజలకు వెల్లడించాలని కోరారు.

ఆ ఆరోపణల్లో వాస్తవం ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని.. నిరూపించలేకపోతే సిరిసిల్ల ప్రజలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నేతన్నల బకాయిలు, రైతు భరోసా, రుణమాఫీ, బతుకమ్మ చీరల పథకం, సిరిసిల్ల అభివృద్ధి వంటి అంశాలపై కూడా రేవంత్ సమాధానం చెప్పాలని కోరారు. సిరిసిల్లలో సీఎం పర్యటనను కాంగ్రెస్ వర్గాలు అభివృద్ధి కార్యక్రమంగా వివరిస్తున్నప్పటికీ.. రాజకీయంగా మాత్రం ఈ పర్యటనపై ఆసక్తి నెలకొంది. కారణం.. ఇది కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడమే. ఇక ఇటీవల ఈనెల 5వ తేదీన నకిరేకల్ సభలో ప్రసంగించిన రేవంత్‌రెడ్డి.. సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో తాను త్వరలోనే పర్యటిస్తానని ప్రకటించారు. సిరిసిల్ల తర్వాత సిద్ధిపేటకు వెళ్లనున్నట్లు ఆయన అప్పట్లో చెప్పారు. సిరిసిల్ల కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కాగా.. సిద్ధిపేట హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం.. అటు గజ్వేల్ ఎమ్మెల్యేగా మాజీ సీఎం కేసీఆర్ ఉన్నారు. సిరిసిల్లలో రేవంత్ భారీ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. భారీ జనసమీకరణకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్‌షో, బహిరంగ సభ, మంత్రులు, స్థానిక నాయకుల పాల్గొనడం వంటి అంశాలతో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యల్లో మాత్రం రాజకీయ టోన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్‌లపై కాంగ్రెస్ వరుసగా దృష్టి పెడుతోందని అన్నారు. మరో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. సీఎం సిరిసిల్ల పర్యటనతో కేటీఆర్ గత పాలనకు సంబంధించిన అంశాలు చర్చకు వస్తాయని వ్యాఖ్యానించారు.

# అభివృద్ధికి మోకాలడ్డు

మొదటిపేజీ తరువాయి..

చూస్తున్నారని వెల్లడించారు. మొత్తం అధికారాలను ఢిల్లీలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఇచ్చారని అన్నారు. మరి బీఎల్ఏలు, బీఎల్‌వోలు, కలెక్టర్లు ఎందుకని నిలదీశారు. ఎస్ఐఆర్ గోబ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువని, లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయని సీఎం తెలిపారు. ఎన్ఎస్ఐయూ ప్రభావం పెద్దగా లేదని, ఉత్తర భారతదేశంలో, దక్షిణ భారతదేశంలో రాజకీయాల శైలి వేరని, మా దగ్గర యూనివర్సిటీ లా కాలేజ్, ఆర్ట్స్ కాలేజీ నాయకునిగా ఏబీవీపీలో గెలిచిన వారు తర్వాత కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని గుర్తు చేశారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘంలో ఉన్నా, గ్రామానికి వెళ్లిన తర్వాత ఆ కుటుంబం కాంగ్రెస్‌లోనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని పేర్కొన్నారు. స్టూడెంట్ రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే రాజకీయాల్లోకాంగ్రెస్ ప్రభావం ఉంటుందని వెల్లడించారు. నాణ్యమైన విద్య అందించడమే తమ మొదటి ప్రాధాన్యతన్న సీఎం అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో బ్లూకాలర్ ఉద్యోగాలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని వెల్లడించారు.

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. తన రాజకీయ ప్రస్థానంలోని కీలక ఘట్టాలను గుర్తుచేసుకుంటూ ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పారు. తెలంగాణ రాజకీయాల తీరు, తన పార్టీ మార్పు, కేసీఆర్‌తో రాజకీయ పోరాటం, విద్య, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా తాను అసెంబ్లీకి వెళ్లిన దానికంటే ఎక్కువసార్లు జైలుకు వెళ్లానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తాను ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేకసార్లు జైలుకు పంపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. 2014 తర్వాత తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డిగా పరిస్థితి మారిందని ముఖ్యమంత్రి చెప్పారు. తాను అసెంబ్లీకి వెళ్లిన దానికంటే జైలుకే ఎక్కువసార్లు వెళ్లాను అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తన రాజకీయ ప్రస్థానం మొదటి నుంచీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రశ్నించే వైఖరితో సాగిందని వివరించారు. 2006లో జడ్పీటీసీగా.. 2007లో ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినట్లు చెప్పారు. ఆ రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి నిలబడిన అభ్యర్థులను తాను ఓడించినట్లు గుర్తుచేశారు. అప్పట్లో తెలంగాణలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ప్రధాన రాజకీయ శక్తులుగా ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో జిల్లా కాంగ్రెస్ నేతలతో తనకు పెద్దగా సంబంధాలు లేవని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షంలో ఉండటమే సరైన మార్గమని భావించి తాను తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. టీడీపీ తరపున 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించినట్లు వివరించారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ రాజకీయ ప్రాధాన్యం తగ్గిందని అన్నారు. టీడీపీ ప్రధాన నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటంతో తెలంగాణలో పార్టీ బలహీనపడిందని చెప్పారు. ఆ తర్వాత 2017లో కాంగ్రెస్‌లో చేరి.. 2019లో మల్కాజిగిరి నుంచి లోక్‌సభకు ఎన్నికైన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్‌లో చేరడానికి తన రాజకీయ పరిస్థితులతో పాటు పలువురి సూచనలు కూడా కారణం అయ్యాయని రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీని తొలిసారి కలిసినప్పుడు సుమారు 15 నిమిషాలు మాట్లాడినట్లు చెప్పారు. ఆ సమావేశం తర్వాత రాహుల్ గాంధీని తన నాయకుడిగా ఎంచుకున్నట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత రాజకీయ అజెండా లేదని.. దేశమే ఆయనకు ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీతో పాటు దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ వంటి నేతలు తనకు శ్రేయోభిలాషులుగా ఉన్నారని చెప్పారు. ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశంలో రాజకీయాల తీరు భిన్నంగా ఉంటుందని రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో విద్యార్థి సంఘాల ప్రభావం తక్కువగా ఉంటుందని చెప్పారు. లెఫ్ట్, రైట్ భావజాలాలకు చెందిన విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ.. ఎన్ఎస్‌యూఐ ప్రభావం అంతగా లేదని వ్యాఖ్యానించారు. విద్యార్థి రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం కనిపించినా.. ప్రధాన రాజకీయాల్లో మాత్రం కాంగ్రెస్ ప్రభావం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఒక విద్యార్థి సంఘంలో ఉన్న వ్యక్తి.. గ్రామ స్థాయికి వచ్చిన తర్వాత కాంగ్రెస్ రాజకీయాల్లో ఉండే పరిస్థితి తెలంగాణలో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే రాష్ట్రంలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదన్నది తన అభిప్రాయమని చెప్పారు. తెలంగాణలో నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు ఆ తర్వాతి దశలో నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. అందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చదువు వ్యక్తుల జీవితాలను ఎలా మార్చగలదో వివరిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల ప్రస్థానాన్ని రేవంత్ ప్రస్తావించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపైనా సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేదలు, ప్రతిపక్షాలకు చెందిన ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆయన ఆరోపించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దేశ జనాభా తగ్గకపోయినా ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గుతుందనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్ సందర్భంగా ఓట్ల తొలగింపుపై బీజేపీపై ఆయన గతంలోనూ ఆరోపణలు చేశారు. తాను విద్యార్థి రాజకీయాల నుంచి టీడీపీ, అక్కడి నుంచి కాంగ్రెస్ వరకు వివిధ దశల్లో ప్రయాణించినప్పటికీ.. తన రాజకీయ లక్ష్యం మాత్రం దేశం, రాష్ట్రం కోసం పనిచేయడమేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో తన రాజకీయ ప్రయాణం ఎన్నో మలుపులు తిరిగిందని.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎదురైన అరెస్టులు, జైలు అనుభవాలు తన రాజకీయ జీవితంలో కీలక భాగమని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్ పొందాలంటే నాలుగేళ్ల వరుసగా చదవాలన్న రూల్ తప్పనిసరి అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును జస్టిస్ పీఎస్ నరసింహ బెంచ్ గుర్తుచేసింది. తెలంగాణలో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల్లో స్థానికత రిజర్వేషన్ కోసం 4 ఏళ్ల విద్యాభ్యాసం అనే నిబంధన పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జెల్ల అంకిత అనే అభ్యర్థి స్థానిక రిజర్వేషన్ కోసం నాలుగేళ్ల విద్యాభ్యాసం నిబంధనను చాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఎంబీబీఎస్ అర్హత పరీక్ష కు ముందు వరుసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం స్థానిక రిజర్వేషన్ కోసం జారీ చేసిన జీవోను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం సమర్థించింది. స్థానికత నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్ వాదనను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు, సొసైటీ మెడికల్ మొత్తం 7,200కి పైగా ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్ల భర్తీ 2 పద్ధతుల్లో జరుగుతుంది. దేశవ్యాప్త మెరిట్ ఆధారంగా 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటా కింద భర్తీ అవుతాయి. ఏపీలోని ప్రముఖ కాలేజీల్లో ఈ కోటా ద్వారా సీటు పొందాలంటే ఆల్ ఇండియా ర్యాంక్ 3,000 నుంచి 12,000 లోపు ఉండాలి. మిగిలిన 85 శాతం సీట్లను విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్టేట్ కోటా కింద భర్తీ చేస్తుంది. తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలను 2 విభాగాలుగా భర్తీ చేస్తారు. 15 శాతం సీట్లను దేశవ్యాప్త పోటీ కోసం ఆల్ ఇండియా కోటా కింద ఉంటాయి. మిగిలిన 85 శాతం సీట్లను వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్టేట్ కోటా ద్వారా భర్తీ చేయనుంది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ పొందడానికి వరుసగా



నాలుగేళ్లు ఇక్కడే చదివి ఉండాలి. స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు. ఈ నేపథ్యంలో స్థానికత పిటిషన్‌పై విచారణను ముగించి తెలంగాణ శాశ్వత నివాసులైన విద్యార్థులు ఇంటర్ పరీక్షలను తెలంగాణలో రాయకపోయినా ఎంబీబీఎస్ ప్రవేశాల్లో అనుమతివ్వాలని మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయడానికి ప్రధాన న్యాయమూర్తి సిద్ధమయ్యారు. తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ న్యాయస్థానం అలాంటి ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు తమ వాదనలు ఒకసారి వినాలని వినయంతో అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన సీజేఐ సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలను పరిగణలోనికి తీసుకుని నోట్ చేసుకున్నారు.ఒక్కో ఎంబీబీఎస్ సీటు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థికి రూ.కోటి చొప్పున ఖర్చును భరిస్తోందని, ఆ ప్రయోజనాలను స్వరాష్ట్రంలో స్థానికంగా చదివిన పేద, మధ్య తరగతి విద్యార్థులకు కల్పించాలన్న ఉద్దేశంతోనే వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాలన్న నిబంధనను తీసుకొచ్చినట్లు అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. వీటన్నింటి పరిశీలించిన న్యాయస్థానం ప్రభుత్వం జారీ చేసిన జీవోను సమర్థిస్తూ తీర్పును వెలువరించిది.

## పారాక్వాట్ డైక్లోరైడ్‌పై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పారాక్వాట్‌ను నియంత్రించిన సుమారు 70 దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయింది. ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్, 1968 నిబంధనల ప్రకారం, నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీల సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించిన కొత్త రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కూడా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. సదరు సర్టిఫికెట్లను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిషేధాజ్ఞలను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది. పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత విషపూరితమైన రసాయనం. దీనిని స్వల్ప మోతాదులో తీసుకున్నా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. దీనికి నిర్దిష్టమైన విరుగుడు లేకపోవడం వైద్య రంగంలో పెను ఆందోళన కలిగించే అంశం. ఈ రసాయనం ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపి, 'పల్మనరీ ఫైబ్రోసిస్' వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది. ఈ కలుపు సంహారకంపై నిషేధం విధించాలని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, పర్యావరణవేత్తలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, దేశంలో 2024లో పురుగుల మందుల కారణంగా సుమారు 34,000 మంది మరణించారు (వీటిలో ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు జరిగిన మరణాలు ఉన్నాయి). ఈ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలి: డాక్టర్ సద్దామ్

నేరడిగొండ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): మండలంలోని పట్పటి తండాలో గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సద్దామ్ ఆధ్వర్యంలో తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి





ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ ఉజ్వల చంపత్ పాల్గొని వైద్య 9బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎ. సంతోష్, ఎన్ఎంఎస్ సౌందర్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్త గౌరీబాయి, ప్రజాప్రతినిధులు, తండావాసులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి): సరస్వతి కెనాల్ ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగ పరచుకోవాలని మాజీ జెడ్పిటి ఓస రాజేశ్వర్ అన్నారు. సోమవారం రోజున ఆయన వరి



పంటలను పరిశీలించారు. రైతులు దేశానికి వెన్నుముక అని వారాబంది పద్ధతిలోనే సరస్వతి కాలువ నుండి నీరు రావడం జరుగుతుందని కావున రైతులు ఈ నీటితో వరి పంటలను పండించుకోవాలని రైతులకు సూచించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): మండలంలో పలు కారణాలతో మృతి చెందిన స్థానికుల కుటుంబాలను సోమవారం బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ నేరుగా వెళ్లి పరామర్శించారు.



మండలంలోని సవర్గావ్ గ్రామానికి చెందిన పోస్ట్ మ్యాన్ అనిల్ ఇటీవల అకాల మరణం చెందగా, వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన రూపావత్ లచ్చిరామ్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు పార్టీ మరియు ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ మహేందర్, వెంకట్రావు, విజయ్, మాజీ జడ్పీటీసీ జహీర్, సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, విలాస్, బాబులాల్, సుజీల్, లింబాజిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి

### చైర్మన్‌గా గౌజ్జ జనార్ధన్ ఎన్నిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 28 ,( ప్రజాజ్యోతి ): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు సోమవారం నిర్మల్‌లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. మొత్తం 15



మంది సభ్యులు పూర్తి కోరంతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. చైర్మన్ పదవికి యాటకారి సాయన్న, గౌజ్జ జనార్ధన్ పోటీ చేయగా, అత్యధిక మెజార్టీతో గౌజ్జ జనార్ధన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంసీ లింగన్న వైస్ చైర్మన్‌గా, అల్లాడి రవి ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సామనపల్లి రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కె. సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సహాయ ఎన్నికల అధికారి శరత్ బాబు, సహాయకులు సాయందర్, సిబ్బందితో సమన్వయంతో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తయింది. ఎన్నికైన నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

### జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 28 ,( ప్రజాజ్యోతి ): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్



(రెవెన్యూ) రాథోడ్ రమేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను



సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను ఆయనకు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### 30 మందికి పైగా గంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక

జన్నారం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం






రోజున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ సహకారంతో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ మరియు లయన్స్ క్లబ్ సభ్యుల సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వైద్య బృందం ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాలు తదితర సమస్యలను గుర్తించారు. పరీక్షల అనంతరం 30 మందికి పైగా అవసరమైన రోగులకు ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం కరీంనగర్ రేకుర్తి ఐ హాస్పిటల్ కు పంపించే ఏర్పాట్లు చేయడమే కాకుండా ఉచిత భోజనము వసతి సౌకర్యాలు కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,జన్నారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ కస్తూరి సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బండారి మారుతి రాజ్, సెక్రెటరీ గోలి రాము, డిసి సభ్యులు అంజ్యూత్ రావు, మల్యాల బాబు, నరేంద్రుల గోపి, ఉపసర్పంచ్ అప్పాల జలపతి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

ఆసిఫాబాద్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో వాంకిడి మండలం అకిని గ్రామపంచాయతీకి చెందిన ఆదే సాంబయ్య, ఆదే మోతిరం సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి, వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నూలే మంగాజీ, సర్పంచ్ పెందోల్ అర్జున్, హర్షద్ హుస్సేన్, యువజన కాంగ్రెస్




అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల

### ఆ కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యము

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

### రెండు పడకల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

మంచిర్యాల, 28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షాదీఖానా మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం చేపట్టిన రెండు పడకల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా, న్యాయబద్ధంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారుల కుటుంబాల్లో




సొంతింటి ఆనందం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మంచిర్యాల ఎంఆర్‌ఓ రఫతుల్లా, మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాజు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సర గోదావరి బ్రిడ్జిపై యువకుడి హల్చల్ అప్రమత్తమై కాపాడిన సిబ్బంది

### బ్రిడ్జిపై బైక్ కోసం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు.

### అప్రమత్తమై ప్రాణాలు కాపాడిన వాగ్దేవి లేబర్ సిబ్బంది, బోటింగ్ సిబ్బంది, పోలీసులు.

బాసర సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): నిర్మల్ బాసర గోదావరి నది బ్రిడ్జి పైన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన నవీన్ యువకుడు హల్ చల్ చేశాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న వాగ్దేవి లేబర్ కాంట్రాక్ట్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది గమనించి





అతన్ని పోలీసులకు అప్పచెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తనకు బైక్ కొనివ్వాలని ఇంటిలో గొడవ పడి గోదావరి బస్ బ్రిడ్జి నుంచి దూకి చనిపోతానని అందరికి ఉరుకులు పరుగులు పెట్టించిన యువకుడిని బైకు కొనిస్తామని కుటుంబ సభ్యులు హామీ ఇవ్వడంతో అతని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పచెప్పారు. వాగ్దేవి లేబర్ కాంట్రాక్ట్ సిబ్బంది గణపతి,శ్రీనివాస్ మరియు బోటింగ్ సిబ్బంది గంగాధర్, నరేష్,సతీష్ మరియు పోలీస్ సిబ్బంది అందరు స్పందించి ఆ యువకునికి గోదావరి నది లో పడకుండా కాపాడారు

## మానవత్వం చాటిన జన్నారం పోలీస్

### పోగొట్టుకున్న సర్టిఫికెట్ల బ్యాగ్ అందజేత

జన్నారం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): బస్టాండ్ లో మర్చిపోయిన విలువైన సర్టిఫికెట్ల బ్యాగును స్వాధీనం చేసుకుని



బాధితుడికి అందజేసి జన్నారం బ్లూకోట్స్ కానిస్టేబుల్ చంద్రమౌళి మానవత్వం చాటుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన స్పోర్ట్స్ మాస్టర్ అభిషేక్ నిర్మల్ లో జరిగిన స్పోర్ట్స్ పోటీలకు హాజరై తిరిగి వస్తుండగా సోమవారం జన్నారం బస్టాండ్ లో తన బ్యాగును మర్చిపోయారు. ఆ బ్యాగులో విద్యార్థులకు సంబంధించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో పాటు అభిషేక్ కు చెందిన విలువైన సర్టిఫికెట్లు ఉన్నాయి. బస్సు ఎక్కి దండేపల్లి మండలం ముత్యంపేట వరకు వెళ్లిన తర్వాత బ్యాగు విషయం గుర్తుకు రావడంతో అక్కడే దిగిపోయి జన్నారం బ్లూకోట్స్ కానిస్టేబుల్ చంద్రమౌళికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.

వెంటనే స్పందించిన కానిస్టేబుల్ చంద్రమౌళి జన్నారం బస్టాండ్ కు వెళ్లి బ్యాగును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితుడు అభిషేక్ కు బ్యాగును భద్రంగా అందజేశారు. బ్యాగు తిరిగి దొరకడంతో అభిషేక్ సంతోషం వ్యక్తం చేస్తూ జన్నారం పోలీసులకు, ముఖ్యంగా కానిస్టేబుల్ చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలిపారు.

## కబ్జాకు గురైన అల్లం వారి కుంటను కాపాడాలని కలెక్టర్ కు వినతి

### విచారణ జరపాలని అడిషనల్ కలెక్టర్ కు ఆదేశం

జన్నారం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులో సర్వే నెంబర్ 160,161 లో ఉన్న 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురైందని రేండ్లగూడ గ్రామ సామాజిక కార్యకర్త సముద్రాల శంకర్, సిపిఐ మండల



కార్యదర్శి దాసరి తిరుపతి, ఆకుల మధు, బాల్తా సుధాకర్, అల్లం సురేష్ లు సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్ కు ఫిర్యాదు అందజేశారు. కబ్జాకు గురైన అల్లం వారి కుంట ను పరిరక్షించాలని, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,కుంట ను కబ్జా చేయడం వలన రైతులు,ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని గత ఆరు రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని కావున అట్టి కుంటపై సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కుమార్ దీపక్ రేండ్ల గూడ గ్రామానికి వెళ్లి సర్వే చేసి వెంటనే నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ రాములు ను ఆదేశించారు.

## చికిత్స కోసం ఎల్ఓసి అందించిన సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు

బెజ్జూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో కుకుడా గ్రామానికి చెందిన దుర్గం సమ్మయ్యకు సికిల్ సెల్ వ్యాధి చికిత్స కోసం మంజూరైన రూ. 2.25 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు రీసర్వేతో శాశ్వత పరిష్కారం

- తొలి దశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలు..
- మ్యాప్‌లు లేని 413 గ్రామాల్లోనూ సర్వే
- ప్రతి భూ పార్సిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో మ్యాప్
- ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదు: మంత్రి పొంగులేటి

వనపర్తి: రాష్ట్రంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీసర్వేతో శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర భూసర్వే ఒక్కటే మార్గమన్నారు. సోమవారం వనపర్తిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. భూ భారతి చట్టం హామీ మేరకు ప్రతి భూ పార్సిల్‌కు ప్రత్యేక గుర్తింపు, ఎల్‌పీఎం నంబర్, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. తొలి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను సర్వేకు ఎంపిక చేశామని తెలిపారు. నక్షాలు అందుబాటులో లేని మరో 413 రెవెన్యూ గ్రామాల్లోనూ దశలవారీగా సమగ్ర సర్వే చేపడతామని వెల్లడించారు.

### ఆధునిక పరికరాలతో సర్వే

భూసర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం సమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలో అదనపు పరికరా లను జిల్లాల అవసరాలకు అనుగుణంగా అందిస్తు న్నామన్నారు. వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వేను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయ ప్రచారాలకు దూరంగా ఉండి రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చేలా సర్వేయర్లు పనిచేయాలని సూచించారు. సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లో లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి సమస్యలకు సమగ్ర సర్వేతో పరిష్కారం చూపవచ్చన్నారు. సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### అబాది ఆస్తులకూ మ్యాపింగ్

గ్రామాల్లోని ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తుల విస్తీర్ణంపై గతంలో స్పష్టమైన మ్యాపింగ్ లేని సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇకపై సర్వే ద్వారా ఆయా ఆస్తుల విస్తీర్ణం, హద్దులను నిర్ధారించి మ్యాప్‌తో సహా రికార్డుల్లో నమోదు చేస్తామని చెప్పారు. అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించి, వాటి మూలలను జియో కోఆర్డినేట్లతో మ్యాప్ చేసేందుకు భూ భారతి చట్టంలో నిబంధనలు ఉన్నాయని వివరించారు.

### పేదల ఇళ్లకు ప్రాధాన్యం

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొంగులేటి అన్నారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మూడో, నాలుగో విడతల్లో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:అదనపు కలెక్టర్ నర్సింగరావు

★ 65 ఫిర్యాదులు స్వీకరణ

గద్వాల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్‌లతో కలిసి అదనపు






కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మొత్తం 65 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.సీఎం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి బుధవారం అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలని,నిర్లక్ష్యం వహించే వారిపై మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు.దివ్యాంగులకు సంబంధించిన ఖాళీ పోస్టుల వివరాలు,రోస్టర్ పాయింట్ల రిజిస్టర్లను శాఖల వారీగా ఈ నెల 30వ,తేదీలోగా సంక్షేమ శాఖ కార్యాలయానికి అందజేయాలని సూచించారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులతో ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్న స్టాల్‌ను అధికారులు,ప్రజలు,కలెక్టరేట్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణికి 51 దరఖాస్తులు

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ దేవ సహాయం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):
ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 51 అర్జీలు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పాండు, కలెక్టరేట్ పరిపాలనాధికారి (ఏవో) చంద్రశేఖర్‌లతో కలిసి అదనపు





కలెక్టర్ దేవ సహాయం ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. వచ్చేనెల నుంచి ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజర్ నమోదు చేసేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం సూచించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన మఖ్తల్ అడ్ హక్ కమిటీ

–తిమ్మన్నను సన్మానించిన జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా జడ్జి బి.శ్రీనివాసులును మఖ్తల్ అడ్వకేట్స్ అడ్ హక్ కమిటీ అధ్యక్షులు దేవసూగురు తిమ్మన్న మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం



డిస్టిక్ కోర్ట్ ఆవరణలో జిల్లా జడ్జి బి.శ్రీనివాసులతోపాటు,సబ్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపల్ జడ్జి సాయి మనోజ్, అడిషనల్ జడ్జి అవినాష్ ను మర్యాదపూర్వకంగా కలవగా వారు అడ్ హక్ కమిటీ అధ్యక్షులు దేవసూగురు తిమ్మన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత్ అసోసియేషన్ సభ్యులు నూతనంగా ఎన్నికైన అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు తిమ్మన్నను శాలువా కప్పి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ లాయర్లు భరత్ కుమార్,రాజశేఖర్,రవి గౌడ్ ,వెంకటేష్ గౌడ్, పొర్ల ఆనంద్,సునీత,సతీష్ కుమారి, లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు'ను కాపాడుకుందాం.. పోరాడుదాం!: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి: మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి**

**ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ చీఫ్ శివసేనరెడ్డి**

**ఓట్ల హక్కు పరిరక్షణకు వనపర్తి కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిరసన**

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 28 (ప్రజాజ్యోతి):
ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లు తొలగిస్తున్నారంటూ ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి సమీకృత కలెక్టరేట్ ఎదుట 'ఎలక్షన్ చోర్ ఆఫ్ ఇండియా' పేరుతో నిరసన ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువతకు చెందిన అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలను సహించబోమన్నారు. ఓట్ల తొలగింపునకు ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తోందని ఆరోపిస్తూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అరెస్టు చేసి, పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లో విభేదాలు ఉన్నాయంటూ వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదులో అనవసర నిబంధనలు విధిస్తున్నారని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆధారాలతో ప్రజెంటేషన్లు ఇస్తున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై పారదర్శక విచారణ జరగాలని కోరారు. సీఈసీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఏ పార్టీకి అనుకూలంగా కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఒక్కరి పేరు కూడా





తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జ్ఞానేశ్‌కుమార్ బీజేపీ కండువా కప్పుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలను బలహీనపరిచే చర్యలను సహించబోమన్నారు. ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై పారదర్శకత అవసరమన్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియను అడ్డుపెట్టుకుని అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభికి కాంగ్రెస్ నేతలు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా, మైనార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దవాఖానలో.. దయనీయ దృశ్యాలు!

వైద్యుల కొరత.. పారిశుధ్యం అధ్వానం.. పెచ్చులూడుతున్న గోడలు"

నిర్వహణ గాడి తప్పిందంటూ అఖిలపక్షం ఆగ్రహం

వనపర్తి, సెప్టెంబరు 28 (ప్రజాజ్యోతి):
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, పారిశుధ్యం, మౌలిక వసతుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఆసుపత్రిని పరిశీలించారు. రక్త నమూనాలు సేకరించే ప్రదేశంలో ఆహార పదార్థాలు, చీపుర్లు, ఇతర సామగ్రి ఉంచడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అపరిశుభ్ర వాతావరణం





వల్ల రోగులకు ఇన్‌ఫెక్షన్ల ముప్పు ఉందన్నారు. ఆసుపత్రి గోడలు పెచ్చులూడి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. 'పేరుకే ప్రజాపాలన.. ప్రజలకు మాత్రం వైద్యం కరువు' అని సతీష్ యాదవ్ అన్నారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే వైద్యం, విద్య రంగాలపై పాలకులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య సిబ్బందిని ఇతర పనులకు వినియోగించడం వల్ల ఆసుపత్రిలో శుభ్రత దెబ్బతింటోందని ఆరోపించారు. పారిశుధ్య నిర్వహణ ఏజెన్సీ గడువు ముగిసినా కొత్త టెండర్ ద్వారా సిబ్బందిని నియమించకపోవడంపై కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వనపర్తికి వచ్చే మంత్రులు ప్రభుత్వాసుపత్రిని స్వయంగా పరిశీలించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకుడు రవి, రామస్వామి, శివకుమార్, సురేష్ యాదవ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరుకు 'మండల' హోదా!

– రూ.12.75 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 28 (ప్రజాజ్యోతి):
వెల్టూరు గ్రామాన్ని త్వరలో మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్త మండలాలు, డివిజన్ల ఏర్పాటుపైనా త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పెద్దమందడి మండలం వెల్టూరులో రూ.12.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్, వనపర్తి మండలం చిట్యాల పరిధిలో రూ.10 కోట్లతో నిర్మించనున్న జ్యోతిబా పూలే బాలుర గురుకుల కళాశాల భవనాలకు సోమవారం మంత్రి పొంగులేటి, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేయడంతోపాటు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు మద్దతు ధర, రైతుభరోసా, రుణమాఫీ, సన్నబియ్యానికి రూ.500 బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగులకు ఇప్పటికే వేలాది ఉద్యోగాలు కల్పించామని, మరిన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తున్నామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, తెల్లరేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వెల్టూరుకు రూ.12.75 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వెల్టూరు పెద్ద గ్రామమని, మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన సర్పంచ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):
మహానుభావుల పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడం వల్ల వారి విజయ గాథలు మరియు వారి సిద్ధాంతాలు మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి,లక్ష్యాల వైపు అడుగులు వేసేలా ప్రేరేపిస్తాయని, విద్యార్థులు తమ విద్యార్థి దశలో చదువుతో పాటు సామాజిక స్పృహ అలవర్చుకుని దేశం గర్వించే మంచి పౌరులుగా ఎదగాలని మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ రాజేంద్ర గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ సెప్టెంబర్




28వ తేదీన భారతదేశంలో బ్రిటీషు వారి దోపిడీ అణచివేత లేకుండా,పీడన లేకుండా, ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలని కలలుగని ఈ దేశ స్వతంత్రం కోసం తన యవ్వనాన్ని ధారపోసి నిండు ప్రాణాల్ని బలిగా ఇచ్చిన భగత్ సింగ్ పుట్టిన రోజే కాకుండా,సాహిత్యంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకొని కులమత భేదాల్ని కాలదన్ని విశ్వనరుడిగా పేరుగాంచిన గుర్రం జాషువా పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి 40 పుస్తకాలను కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని,చదువు మీద పూర్తి శ్రద్ధను కేంద్రీకరించాలని, మనుషులను మానవ సమాజాన్ని ఉద్ధరించడమే ఒక మనిషి జీవితానికి సార్థకతను చేకూరుస్తుందని,సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలని,ఆ జ్ఞానం మనకు పుస్తకాల ద్వారా వస్తుందని, అనుభవించే జీవితం ద్వారా వస్తుందని, అట్లా బతికిన వారే భగత్ సింగ్, గుర్రం జాషువా లాంటి గొప్పవారని, కనుక గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని అధ్యయనం చేయాలని సూచించారు. ప్రపంచంలోని గొప్ప మేధావుల పుస్తకాలు చదవడం వల్ల వారు తమ జీవితంలో తీసుకున్న నిర్ణయాలు,ఎదుర్కొన్న సవాళ్ల నుండి మనం సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలో నేర్చుకోవచ్చు, క్లిష్టమైన సమస్యలను వారు ఎలా అధిగమించారో తెలుసుకోవడం ద్వారా, మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లోని సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలుగుతామన్నారు. మహానుభావుల విజయ గాథలు మరియు వారి సిద్ధాంతాలు మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, లక్ష్యాల వైపు అడుగులు వేసేలా ప్రేరేపిస్తాయని తెలిపారు. కనుక విద్యార్థులు సామాజిక స్పృహను అలవాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రంథాలయ బలోపేతం కోసం పుస్తకాలను ఇచ్చిన సర్పంచ్ ను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు

11 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు



తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ స్వయంగా 11 ఫిర్యాదులను స్వీకరించారు.బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి, చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల నమ్మకం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు,మంగళవారం నుంచి శనివారం వరకు అన్ని పని దినాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.న్యాయం జరగలేదని భావించే ప్రజలు జిల్లా స్థాయిలో తమను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.భూ వివాదాలు,ఆస్తి సమస్యలు,కుటుంబ కలహాలు తదితర అంశాల్లో చట్టపరమైన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.

### ఫిర్యాదుల వివరాలు:

భర్తల వేధింపులకు సంబంధించి 1,గొడవలకు సంబంధించి 2,భూ వివాదాలకు సంబంధించి 3,స్థల ఆక్రమణకు సంబంధించి 2,ఇతర సమస్యలకు సంబంధించి 3 ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 11 ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజావాణి ద్వారా ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

## రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా ఇ.వి. శ్రీనివాస్‌రావు ఏకగ్రీవ ఎన్నిక..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా ఇ.వి. శ్రీనివాస్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్యాట్రన్స్, వైస్ ప్యాట్రన్స్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ మెంబర్స్, శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, రెడ్‌క్రాస్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక తనకు లభించిన గౌరవంతో పాటు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, అవసరంలో ఉన్న ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, థలసీమియా బాధితులకు సహాయం, యువత మరియు వాలంటీర్ సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.
తనపై ఏకగ్రీవంగా ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవే లక్ష్యంగా, పారదర్శకత, సమన్వయం, అంకితభావంతో పనిచేస్తానని ఇ.వి. శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు.

## సంగెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంగెం ఎస్సై వంశీకృష్ణ జన్మదిన వేడుకలు..!

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్

సంగెం,సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): సంగెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) వంశీకృష్ణ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు.



ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్ నేతృత్వంలో సోమవారం ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు సెల్ ఫోన్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై వంశీకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, గాయపు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మచ్చిక వీరస్వామి, జర్నలిస్టులు సిద్ద నాగరాజు, హరి, నాగరాజు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని కలిసి వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి: హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో గత రెండు



నెలలుగా పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ పరకాల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్న పలువురు జర్నలిస్టుల కార్డులు గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కార్డుల మంజూరులో జాప్యం కారణంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హత కలిగిన జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజ శ్రీనివాస్ రెడ్డి, ఐలి విజయ్, గుజ్జుల రవీందర్ జి, ఓదెల శివ కుమార్, దంచనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పరకాలలో అధికారంలోకి వస్తే.. సంగెం పీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా మార్చుతా..!

### బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కలిప్రసాద్ రావు

### వైద్యుల కొరత, అధ్వాన్నపు రోడ్లపై మండిపాటు

### ఇందిరమ్మ ఇళ్లలో అధికార పార్టీ పక్షపాతంపై ఆగ్రహం

### ఈసారి బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపు

సంగెం,సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కలిప్రసాద్ రావు డిమాండ్ చేశారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆయన సోమవారం సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను మరియు ఆసుపత్రిలోని వసతులను పరిశీలించారు.
ఈ సందర్భంగా డాక్టర్ కలిప్రసాద్ రావు మాట్లాడుతూ.. సంగెం మండలంలో స్థానిక సమస్యలు రాజ్యమేలుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ఆసుపత్రిలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, అత్యవసర మందులు, ఇన్సులిన్ వంటివి అందుబాటులో లేక పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.







రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, తమ పార్టీకి విద్యా, వైద్య రంగాలే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల పాలనను చూశారని, ఈసారి బీజేపీకి ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే సంగెం మండలాన్ని అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

**మండలంలో స్థానిక సమస్యలపై మండిపాటు:**
సంగెం మండలంలో రోడ్ల దుస్థితి, మౌలిక వసతుల లేమిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా మారి దోమల వ్యాప్తితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆరోపించారు. కొన్ని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు.

**అధికార పార్టీపై తీవ్ర విమర్శలు:**
పేదలకు దక్కాల్సిన ఇందరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని, అర్హులను పక్కనబెట్టి కేవలం తమ పార్టీ అనుచరులకే ఇళ్లను ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే కోట్లకు పడగలెత్తుతున్నారే తప్ప, ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించడం లేదని విమర్శించారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు:**
ఈ కార్యక్రమంలో ఎల్గూర్ రంగంపేట సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహ్మతుల్లా,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామీ,గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవి,మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్,దాసరి కుమారస్వామీ,భోగా కోటేశ్వర్, సారమ్మనాలం చంద్రశేఖర్,కర్ణాకర్, రంగరాజు కృష్ణ, దోమల రవి యాదవ్, అల్లం కుమారస్వామి, రమణ, రమణచారి, పండుగా రాజు, కుమారస్వామి, బెజ్జంకి రాజు, న్యాల రమేష్ యాదవ్, రాంబాబు, మెంతుల రాజేందర్,ఓదెల శంకర్,హింగే మురళి,దామెరుప్పుల వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం..

### సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అరెస్టు చేయాలి..

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి. ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా



చేపట్టి, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడారు.. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ లేవనెత్తుతున్న అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొంతకాలంగా పోరాటం చేస్తున్నారని కడియం కావ్య పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వరంగల్ అభివృద్ధి అంశాలపైనా ఎంపీ కడియం



కావ్య మాట్లాడారు. మామునూరు విమానాశ్రయం, ఓఆర్ఆర్, కోచ్ ఫ్యాక్టరీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు, ప్రయత్నాలు కొనసాగిస్తోందని తెలిపారు. రాజ్యాంగం, అంబేద్కర్ ఆశయాలు, ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్, మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా..

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి: పరకాల పట్టణంలో ఇటీవల మృతిచెందిన కోగిల అక్షిత్, పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పల్లెబోయిన రాధమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శిం



చారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని, ఎలాంటి ఆపద వచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి..

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. సోమవారం కాజీపేట మండలం మడికొండ గ్రామంలో



క్రైస్తవ, ముస్లిం మతస్తులకు స్మశాన వాటికల కేటాయింపునకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన వివరాలు, భూమి విస్తీర్ణం, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తదితర అంశాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటికల కేటాయింపునకు సంబంధించి స్థల పరిశీలన, రికార్డుల పరిశీలన పూర్తి చేసి, నిబంధనల మేరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్డీఓ వెంకటేష్, కాజీపేట తహసీల్దార్ రాజును కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన ఖాళీ స్థలాలను గుర్తించి, వాటి చుట్టూ స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల వివరాలను రికార్డులతో క్షేత్రస్థాయిలో సరిపోల్చి పరిశీలించాలని, అనధికార ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని తెలిపారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను కేటాయించే సందర్భంలో భూమి స్థితిగతులు, రికార్డులు, స్థల అనుకూలత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ వెంకటేష్, కాజీపేట తహసీల్దార్ రాజు, రెవెన్యూ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి అర్జీ పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..

### హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలి..

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించేం





దుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గురుకుల హాస్టళ్లు, ప్రభుత్వ వసతి గృహాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సంక్షేమ శాఖల స్పెషల్ అధికారులు సత్వరమే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులు, ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 136 అర్జీలు అందగా, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో 38 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు 135 అర్జీలు వచ్చాయి. మొత్తంగా జిల్లావ్యాప్తంగా 309 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహితే నేత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ వినతితో ప్రభుత్వ స్థలానికి హెచ్చరిక బోర్డు..

పరకాల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి. ప్రభుత్వ భూములు, భవనాల పరిరక్షణతో పాటు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అడ్డుకోవాలని కోరుతూ బీజేపీ పరకాల పట్టణ శాఖ సమర్పించిన వినతిపత్రంపై అధికారులు స్పందించారు. పరకాలలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన సర్వే నంబర్ 950లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అధికారులు పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ నెల 11న ప్రభుత్వ స్థల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడంతో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం




చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులని, భవిష్యత్‌లో ఆక్రమణలకు గురికాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభించే వరకు కృషి చేస్తామని గాజుల నిరంజన్ తెలిపారు. స్థల పరిరక్షణకు చర్యలు తీసుకున్న తహసీల్దార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతీలాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు వేముల సాధారణి, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, ఉడుత చిరంజీవి, దుబాసి కృష్ణప్రసాద్, మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

మునగాల సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని, సీతానగరం గ్రామంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ బాదావత్ వీరయ్య శ్రీకారం చుట్టారు. గ్రామంలోని పలు



ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా మురుగునీరు రోడ్లపైకి రాకుండా, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవిత, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పల్లపు సతీష్, సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు, పుల్లూరి మైసయ్య, పుల్లూరు వెంకటేశ్వర్లు, పల్లపు సత్యం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నల్లగొండ సెప్టెంబర్ 28: (ప్రజా జ్యోతి ప్రతినిధి)
అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బుడిగ రమణమ్మ, భరతరాముడు దంపతుల కుమార్తె విజయ (30) కుటుంబానికి లైన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో



రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పేద కుటుంబానికి చెందిన విజయ మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన క్లబ్ సభ్యులు మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు, ప్రెసిడెంట్ బుడిగ శ్రీనివాసులు, చామల మహేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, నిమ్మల వీరస్వామి, బండారు శంకర్, దునుక వెంకన్న, బట్ట చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తి

గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):
మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తి ఎన్నికయ్యారు.జిల్లా ఎంఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ




ఆధ్వర్యంలో,ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు కొత్తప ల్లి రవి మాదిగ అధ్యక్షతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం,ఫీజు రీయింబర్స్‌మెంట్,హాస్టల్ వసతులు,విదేశీ విద్య తదితర అంశాలపై విద్యార్థులకు అండగా నిలవాలని సూచించారు.ప్రతి విద్యార్థి విద్యను కొనసాగించేలా అవగాహన కల్పించడమే ఎం ఎస్ఎఫ్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకంటి రవి మాదిగ,దూరే వినోద్,బరిగల సతీష్,ఆలంపల్లి శేఖర్ మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వేతనాలు అందుతున్నాయా

ఆలేరు సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి):
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన పనికి వేతనాలు అందుతున్నాయా లేదా అని ఆడిటు లో భాగంగా ఆడిట్ పరిశీలనాధికారి శ్రీకాంత్ కూలీలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఉపాధి పనిలో భాగంగా సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శోభన్ బాబు హాజరై



మాట్లాడుతూ మార్చి 31 2026 వరకు మా గ్రామంలో జరిగిన 28 రకాల పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ పరిశీలించారన్నారు. చేసిన పనికి వేతనాలు సరిగ్గా అందాయా లేదా అని పరిశీలన చేశారు. సోషల్ ఆడిట్ వలన పనిలో ప్రామాణికత పెరుగుతుంది ఉపాధి హామీ కూలీలకు పనికి సంబంధించిన అవగాహన పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చారి, పంచాయతీ కార్యదర్శి భవాని, వార్డు సభ్యులు అనిత, లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్ పిడుగుల శ్రీనివాస్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన కాంగ్రెస్ సర్కార్

**దేశంలోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు**

**15 వేల కోట్ల తో 3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం పంపిణీ**

**పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం**

**రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ**





మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ):
ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాంది పలికిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం ఆయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్.వి గార్డెన్స్ లో నియోజకవర్గానికి సంబంధించిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులతో పాటు,స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని,3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 15వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86 వేల 960 రేషన్ కార్డులు ఉంటే తాము అధికారంలోకి వచ్చాక జనవరి 2025 నుండి ఇప్పటివరకు 1,01,688 రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డుల సంఖ్య ఒక లక్ష 526 కి చేరిందని తెలిపారు. గతంలో 2,56,000 మందికి రేషన్ బియ్యం ఇస్తుండగా, తాము అదనంగా 42,000 మందికి రేషన్ ఇస్తున్నామని, ప్రస్తుతం రెండు లక్షల 98,590 మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌక ధర దుకాణం మంజూరు చేస్తామని , నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని ,అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ కు సంబంధించిన ఫైలు క్లియర్ చేస్తామని , మిర్యాలగూడ బస్టాండ్ ఆధునికరించేందుకు చర్యలుతీసుకుంటామని మంత్రి వెల్లడించారు. నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ తాము అధికారం లోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఎల్ నినో ప్రభావం వల్ల నాగార్జున సాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న పంటలు కాపాడడంతో పాటు, చెరువులను నింపడం, హైదరాబాద్ వరకు తాగునీటినిఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, రైతులకు సాగునీరందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నదన్నారు .స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం తోపాటు , మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని,అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం మంజూరు చేయాలని,మిర్యాలగూడ లో ఎన్ఎస్ పి స్థలంలో తహసిల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయా లకు నిధులు కేటాయించాలని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని, డిఎంఎఫ్ టి , సిఎస్ఆర్ నిధుల ద్వారా అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, రేషన్ కార్డులలో కొత్తవారిని చేర్చడం జరిగిందని, ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతున్నదని, స్మార్ట్ రేషన్ కార్డు వల్ల బియ్యం తీసుకున్నది లేనిది తెలుసుకునే వివరాలతో పాటు, పూర్తి వివరాలను ట్రాక్ చేసే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సుధ మాట్లాడారు.మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేష్, స్థానికతహసిల్దార్ శ్రీనివాస్ ,మున్సిపల్ కమిషనర్ శ్రీజ నియోజకవర్గంలోని తహసిల్దారులు, తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

## సర్ వివాదంపై సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలో కాంగ్రెస్ నిరసన..

భువనగిరి,సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):
ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియపై నెలకొన్న వివాదా నికి,బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈ సి) సెంట్రల్



ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి పట్టణంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని,అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కి ఏకపక్షంగా ఎన్నికల అధికారి సహ కరిస్తూ దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 13కోట్ల ప్రజల ఓట్లను తొలగించారని మండి పడ్డారు.సర్ చేపట్టడం వల్ల కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిందని అనైతికంగా దొంగ మార్గం లో గెలిచిన ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేసారు. అదే విధంగా రాబోయే ఎన్నికల్లో ఈవిఎం బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓట్లు చోరీ చేస్తూ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని పదే పదే చెబుతున్న ఎవ్వరు పట్టించుకోలేదని ఆనాడు రాహుల్ గాంధీ చెప్పిందే నిజమైందని అన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దేశం లొ ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఆర్ఎస్ఎస్



ఖూనీ చేస్తుందని ఇక వారి ఆటలు చెల్లవని వెంటనే ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ని అరెస్ట్ చేసి తీహార్ జైలులొ వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో పంట.. రైతుకు లాభం: రైతులకు కేవీకే-గడ్డిపల్లిలో శిక్షణ

గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):
ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించు కుని రైతులు ఆదాయాన్ని పెంచు కోవచ్చని కేవీకే శాస్త్రవేత్తలు



సూచించారు.సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ,ఆత్మ–హుజూ ర్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్పిఎల్ కార్యక్రమంలో భాగంగా కేవీకే–గడ్డిపల్లిలో సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జి డి.నరేష్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు.కేవీకే–గడ్డిపల్లి శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ ప్రకృతి వ్యవసాయంలో కూరగాయల సాగు విధానాలు,తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు.ఎ. కిరణ్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను ప్రోత్సహిం చాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ద్రావణాలు,కషాయాల తయారీ విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా నేర్పించారు.వివిధ పంటలకు అవసరమైన ద్రావణాలను రైతుల చేత స్వయంగా తయారు చేయించి,పంటలకు వినియోగిం చే విధానంపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు.అలాగే పంటల సాగుతో పాటు పశుపోషణను సమన్వయం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకునే అవకాశాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డీపిడీ (ఏటీఎంఏ) జి.నివేదిత, ఏ డి ఏ ఆర్.రవి,శాస్త్రవేత్తలు డి. నరేష్,సి.హెచ్.నరేష్,ఎ.కిరణ్, డాక్టర్ పి.అక్షిత్ సాయి,ఏఈవో లు ఎం.రమ్య,రియాజ్,డి. మనోజ్ తో పాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన ఎదుగుదల

గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):
చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే పౌష్టికాహారం ఎంతో అవసరమని సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, రాయినిగూడెం సర్పంచ్ రామంజి గౌడ్ అన్నారు.రాయినిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ-1 కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా



పాల్గొని మాట్లాడారు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించ డంతో పాటు గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ పరిశుభ్ర మైన వాతావరణాన్ని కల్పించాల ని సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సునీత,అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,నాగమణి,డాక్టర్ సుష్మ,ఏఎన్ఎం,ఆశా వర్కర్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి మిషన్ భగీరథ నీళ్లు కరువు

ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
కనీస అవసరాలను ఒకటైన మంచినీటి సమస్య గ్రామంలో తీవ్రంగా ఉంది. రెండు సంవత్సరాల నుండి మా ఊరికి మిషన్ భగీరథ రావడంలేదని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం జరిగిన ప్రజావాణిలో స్థానిక ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాదు కు మండల తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాది యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని




టంగుటూరు గ్రామం ఈ గ్రామానికి గత రెండు సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఈ విషయం పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదని తెలిపారు. పక్కన ఉన్నటువంటి గ్రామాలు అయినా కొల్లూరు షారాజిపేట తూర్పు గూడెం గ్రామాలు ఎత్తు పల్లాలు ఉన్నప్పటికీ ఆ గ్రామాలకు మిషన్ భగీరథ నీరు రావడం ఏందీ మా గ్రామానికి రాకపోవడం ఏంది అని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా మా గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ నీరు అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. లేనియెడల కాలి బిందెలతో రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల వెంకటేశ్వర్లు, సత్య ఋషి, వట్టిపెల్లి మంగ, నోముల రేణుక, బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, సెప్టెంబర్ 28,( ప్రజా జ్యోతి) :
గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చందంపేట మండలం చిత్రియాల గ్రామ పంచాయతీ సర్పంచ్ చాట్ల చిరంజీవి నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రమావత్ రవీంద్ర కుమార్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... నల్గొండ జిల్లా



సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొత్త బాధ్యతలను చిరంజీవి సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆయన ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్, సర్పంచ్ రమావత్ కిషన్, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, బాణావత్ భారత, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



పెద్దవూర సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి ) : పోతునూరు గ్రామానికి చెందిన రెడ్డి నారయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డి నారయ్య మృతి కుటుంబానికి, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్, మూడో వార్డు నెంబర్ చిలువేరు శివ, నాలుగో వార్డ్ నెంబర్ మద్దూరి వెంకటేశ్వర్లు, పురం వంశీ, ఇనుపాముల భాస్కరాచారి, బూర వెంకటేశ్వర్లు, చిలుముల విజయ్, చింతాల వెంకన్న, పొదిళ్ల స్వరాజ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మృతుడికి నివాళులర్పించారు.

## నశా ముక్త్ యువ కార్యక్రమంలో సత్యశోధక్ పాఠశాలలో ప్రతిజ్ఞ

◆ వ్యసనా రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం



**సిరికొండ, ప్రజా జ్యోతి ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో జాతీయ ఆరోగ్య మిషన్ మరియు మత్తు పదార్థాల వ్యసనాల నివారణ మరియు "మేరా యువ భారత్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి గారి ఆదేశాల మేరకు సోమవారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు "నశా ముక్త్ యువ -- వ్యసనాలపై యువతరం పోరాటం" (జెన్ – జెడ్ ఎగైనెస్ట్ అడిక్షన్ ) ప్రతిజ్ఞ చేయడమైనది. వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎలాంటి రూపంలోనైనా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తామని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, విద్య మరియు మంచి విలువలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యసన రహిత భారతదేశ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని సంకల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతల పట్ల చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. యువత ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదిగినప్పుడే బలమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.

## వెల్లుట్లలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28:(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భగత్ సింగ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ సాయిలు పటేల్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భగత్ సింగ్ దేశభక్తి, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం సర్పంచ్ సాయిలు పటేల్ మాట్లాడుతూ... భగత్ సింగ్ లాంటి యువ వీరుల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని, దేశం కోసం 23 ఏళ్లకే ప్రాణ త్యాగం చేసిన ఆయన ఆదర్శం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో సిపిఐ (యంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో 119వ భగత్ సింగ్ జయంతి వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం నేటికీ యువతలో స్ఫూర్తిని నింపుతూనే ఉందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి సంయుక్త మండల కార్యదర్శి ఆర్ రమేష్ పిలుపును ఇచ్చారు అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూభగత్ సింగ్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, యువతలో విప్లవ చైతన్యాన్ని రగిలించిన స్ఫూర్తిదాయక వ్యక్తి అని అన్నారు. బ్రిటీష్ పాలనలోని అణచివేతకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టి, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తుచేశారు. ఉరి త్రాడును ముద్దాడిన యువకిషోరం అన్నారు. కేంద్ర శాసనసభలో భగత్ సింగ్ బాంబు విసిరిన ఘటనను ప్రస్తావిస్తూ.. అది ప్రాణనష్టం కలిగించాలనే ఉద్దేశంతో కాకుండా, బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించాలనే ఉద్దేశంతో జరిగిన చర్యగా వక్తలు వివరించారు. ఈ కళాశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక ప్రసంగించగా, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, మండల నాయకులు ఎస్ కిశోర్, ఎస్ కె సాధుల్లా, ఆర్ సిద్ధు, కళాశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

> – భగత్ సింగ్ త్యాగం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు పోరాడాలి.
> – ఈ దేశంలో పాసిజనీ తరిమికొట్టాలి.
> – సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి సంయుక్త మండల కార్యదర్శి రమేష్ పిలుపు

## మత్తుకు దూరంగా యువతే.. దేశానికి బలం!

◆ నశాముక్త యువతతోనే వికసిత భారత్ సాధ్యం ◆ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి: డాక్టర్ సౌజన్య

**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన, బలమైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని వైద్యాధికారి డాక్టర్ సౌజన్య అన్నారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. "నశాముక్త యువత--వికసిత భారత్" సంకల్పంలో భాగంగా విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ.. ఏ రూపంలోనైనా హానికరమైన మత్తుపదార్థాలను వినియోగించకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, పరిచయస్తులను కూడా మత్తుపదార్థాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబ జీవితం, ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. యువత దేశానికి ప్రధాన బలమని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన, బాధ్యతాయుతమైన యువతను తీర్చిదిద్దడంలో కుటుంబం, విద్యాసంస్థలు, వైద్య సిబ్బంది, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు



కావాలని అన్నారు. మత్తుకు బానిస కావడం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "మత్తుకు దూరంగా ఉండి.. జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ.. నశాముక్త సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి" అని డాక్టర్ సౌజన్య కోరారు. అనంతరం విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త లావణ్య, ఆరోగ్య సిబ్బంది, గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## చీకుమద్దూర్‌లో బలరామ జయంతి వేడుకలు




**హత్నూర 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని చికుమద్దూర్ గ్రామంలో సోమవారం నాడు బలరామ జయంతి వేడుకలు గణనీయంగా నిర్వహించారు. భారతీయ కిసాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ వీ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో బలరామ జయంతి ఉత్సవాలలో భాగంగా భారత మాత మరియు బలరాముని చిత్రపటాలకు పూజ చేసి భారతీయ కిసాన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది తదనంతరం వారు మాట్లాడుతూ రైతుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు అదే విధంగా ప్రభుత్వం రైతు బీమా నీ పునరుద్ధరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు వీరా రెడ్డి పోశెట్టి శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం రాంరెడ్డి శివ్వ గౌడ్ సుబన్ రెడ్డి పాండు ప్రతాప్ రెడ్డి అరుణ్ పోచయ్య నరేందర్ రెడ్డి శేఖర్ బాబు మేబు ఏళ్ళదాసు నవీన్ వెంకయ్య నారాయణ రెడ్డి చంద్రయ్య బలయా హుసేన్ తదితర రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా



**రాయికోడ్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సింగీతం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.72,500 విలువైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు రఫీక్, తలారి మోహన్‌లకు చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,రాయికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ కేదార్‌నాథ్ పటేల్, శ్రీ వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల నాయకులు మొహమ్మద్ రఫీక్, రాజు,కురుమ రాజేందర్ పటేల్,సంగమేష్,వీరేశం రాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్‌తో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలపై వినతులు




**రాయికోడ్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవిస్తూ వినతిపత్రాలు అందజేశారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్య, రెవెన్యూ, పింఛన్లు తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. షరీఫ్, ఎంఈఓ నర్సిములు, పీఆర్ ఏఈ దేవయ్య, ఎక్సైజ్ శాఖ ఎస్సై నాగలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనమే.. రైతుకు బంగారు బాట!

◆ వరి విత్తనోత్పత్తిలో మెలకువలపై రైతులకు శిక్షణ

**అందోల్, సెప్టెంబర్28, (ప్రజాజ్యోతి):** నాణ్యమైన విత్తనోత్పత్తితోనే అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధ్యమని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా ఆందోల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సంగారెడ్డి ఆధ్వర్యంలో వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెలకువలపై సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా కేఎన్ఎం–1638 రకం వరి విత్తనోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులు విత్తనోత్పత్తిని ఒక ప్రత్యేక పంటగా భావించి ప్రతి దశలో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించారు.





**ధ్రువీకరించిన మూల విత్తనమే కీలకం**

విత్తన ధ్రువీకరణ అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. విత్తనోత్పత్తికి ధ్రువీకరించిన మూల విత్తనాన్ని మాత్రమే ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఇతర రకాలతో కలిసిపోకుండా తగిన దూరం పాటిస్తూ పొలాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పంట పెరుగుతున్న దశలో తరచూ పొలాన్ని పరిశీలించి ఇతర రకాల మొక్కలు, కలుపు మొక్కలను గుర్తించి తొలగించాలని చెప్పారు. పుష్పించే దశతో పాటు కోతకు ముందు రోగింగ్ నిర్వహించడం ద్వారా ఇతర రకాల మొక్కలను తొలగించి విత్తనంలో జన్యుపరమైన స్వచ్ఛతను కాపాడుకోవచ్చని వివరించారు. కోత సమయంలో ఇతర రకాల విత్తనాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, కోత అనంతరం విత్తనాన్ని శుభ్రపరిచి తేమ శాతాన్ని తగ్గించి శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేయాలని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులోకి జోగిపేట ఏడీఏ ఉమాదేవి మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా విత్తనోత్పత్తిని చేపట్టడం వల్ల భవిష్యత్‌లో రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విత్తనోత్పత్తి చేసే రైతులు ప్రతి దశలో తగిన మెలకువలు పాటించి నాణ్యతా ప్రమాణాలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మల్లేశం, సెక్రటరీ భరత్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో సాగుదాం..!

◆ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, మాణికరావు ◆ భక్తిశ్రద్ధలతో లక్ష జప యజ్ఞం



**జహీరాబాద్, సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** ప్రతి ఒక్కరూ ఇతరులకు హాని కలిగించ కుండా ధర్మమార్గంలో నడవాలని, గురువులు చూపిన సన్మార్గాన్ని అనుసరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. సోమవారం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో లోకకల్యాణం, రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన శత సహస్ర లక్ష జప యజ్ఞంలో పాల్గొన్నారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. జ్యోతిర్లింగా లకు రుద్రాభిషేకం, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధి పతులు అవధూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్, స్థానిక నాయకులతో కలిసి లక్ష జప యజ్ఞంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. మహ మంగళారతి నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, గ్రామ సర్పంచ్ రాజుతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## నర్సాపూర్‌లో 108 మంది రూ.51లక్షల చెక్కుల పంపిణీ




**నర్సాపూర్ 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో సోమవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి 108 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.51 లక్షల విలువైన జవీ=ఖీ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్మషం లేని వ్యక్తి సంపూర్ణేశ్ బాబు

◆ సంపూర్ణేశ్ బాబును సన్మానించిన గ్రామస్తులు



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):-** మంచి మనసున్న, కల్మషం లేని వ్యక్తి సంపూర్ణేశ్ బాబు అని గ్రామస్తులు కొనియాడారు. ప్యారడైజ్ సినిమా విజయాన్ని పురస్కరించుకుని బర్నింగ్‌స్టార్ సంపూర్ణేశ్‌బాబును ఆయన స్వగ్రామమైన సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సంపూర్ణేశ్ బాబు సినీ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. స్వగ్రామానికి చెందిన వ్యక్తి సినీ రంగంలో రాణించడం గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పి. రాములు యాదవ్, జె.పి. యాదవ్, కన్నా యాదవ్, పి. మల్లేష్ యాదవ్, వంగ నర్సింహారెడ్డి, ఫయాసుద్దిన్, మూర్తి, రాజుతో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలలో ముందుండాలి

◆ వ్యాపారవేత్త వంగరాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):-** యువత ఐక్యత తో సేవాభావం, సామాజిక బాధ్యత ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ లో ముందుండాలని వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట పట్టణంలోని మోహిన్ పుర వెంకటేశ్వర ఆలయం వద్ద శివాజీ విశ్వసేన సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత



వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలను, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక కార్యక్రమాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండాలని, చెడు అలవాట్లకు, డ్రగ్స్‌కు, బెట్టింగ్‌లకు, ఆన్‌లైన్ వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శివాజీ విశ్వసేన సమితి సభ్యులను, యువతను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను యువత ఐక్యంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివాజీ విశ్వసేన సమితి సభ్యులు, యువత, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ పై జరిగిన ధర్నాలో పాల్గొన్న తొగుట కాంగ్రెస్ పార్టీ నేతలు



**తొగుట, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** సర్ పై కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షురాలు ఆంక్షారెడ్డితో కలిసి తొగుట మండలం నాయకులతో కలిసి పాల్గొనడం జరిగిందన్నారు. సర్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు, ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ రాంపురం రమేష్, నాయకులు బండారు రమేష్ గౌడ్, బెజ్జనమైన అనిల్, పాత్కుల వెంకటేశం, జంగపల్లి ఆంజనేయులు, పోతరాజు రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్లు ఇచ్చారు.. డబ్బులు మరిచారు..

◆ గ్రామ పెద్దలు మోసం చేశారు అధికారులు ఆదుకోండి
◆ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఒంటరి మహిళల ఆవేదన



**ములుగు, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)** కొండ పోచమ్మ చాలా ఆశ నిర్మాణం కోసం గ్రామస్తులకు తునికి బొల్లారం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇల్లు,ప్లాట్లు ఇచ్చారు,కానీ ఒంటరి మహిళలమైన మమ్మల్ని మర్చిపోయారో ఏమో ప్లాట్లు అయితే ఇచ్చారు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వలేదని ఒంటరి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు అందజేశారు.సంవత్సరాలు గడుస్తున్న ములుగు లో నిర్మించిన డబుల్ బెడ్ రూంలో వదిలిపెట్టారు,గ్రామ పెద్దలు మోసం చేశారు అధికారులైన ఆదుకొండని మొరపెట్టుకున్నారు.ఏదైనా అవసరమైతే ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉన్నందున వెంటనే డబ్బులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఐడి కార్డులను ఉపాధ్యాయులకు అందజేసిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు




**దౌల్తాబాద్, సెప్టెంబర్ 28. ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు టై, బెల్ట్ ఐడి కార్డు పంపిణి చేసిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు. సోమవారం దౌల్తాబాద్ మండల వనరుల కేంద్రంలోని విద్యార్థుల ఐడి కార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల్లలోనే విద్యానభ్యసిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ ,సుధాకర్ రెడ్డి, శివకుమార్, పర్శరాములు ,నర్సింలు, గోపాల్, మండల వనరులకేంద్రం సిబ్బంది రాజు, శేఖర్, కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

◆ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తప్పెట్ల కరుణాకర్ మాదిగ



**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** అక్టోబర్ 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జగదేవ్‌పూర్ మండల కమిటీ అధ్యక్షుడు తప్పెట్ల కరుణాకర్ మాదిగ పిలుపునిచ్చారు. అలాగే అక్టోబర్ 7న నిర్వహించనున్న 'చలో అమరావతి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. యంఆర్ పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కరుణాకర్ మాదిగ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకున్న నేపథ్యంలో మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. మహనీయులు కలలుగన్న సమసమాజ స్థాపన దిశగా విద్యార్థులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గ్యారీ రతన్,కడప కుమార్,పైసా స్వామి, మాసపాక నరసింహులు,యంఎస్ పి అధికార ప్రతినిధి మాచర్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి కర్రె అశోక్,కోరమైన గిరి, కర్రె ఉదయ్‌కిరణ్, కోశాధికారి తుర్కపల్లి అరుణ్, కార్యదర్శి మాసపాక కనకయ్య, ఎంఎస్పీ అధ్యక్షుడు జయల హరిబాబుతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యభ్యాసం

◆ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత



పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా అభ్యసన స్థాయిని మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు తగు సూచనలను తెలియజేశారు . ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులకు హిందీ భాష మీద మక్కువ పెంచేలా చదవడం వ్రాయడమే కాదు హిందీలో విద్యార్థులు మాట్లాడేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు అదేవిధంగా జీవశాస్త్ర సముదాయ సమావేశంలో మాట్లాడుతూ వినూత్న రీతిలో విద్యార్థులకు అర్థమయ్యేటట్లు బోధించాలని పాఠ్యాంశం బోధించేటప్పుడు బోధనోపకరణములు తరగతి గదిలో ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అనిల్ కుమార్,రిసోర్స్ పర్సన్ లు ఆర్. భూపతిరెడ్డి, సీమ, రజిని రెండు మండలాల హిందీ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిద్దిపేట, సిరిసిల్ల పర్యటనలతో ప్రజలను మభ్యపెట్టలేరు




**చేర్యాల, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట, సిరిసిల్ల ప్రాంతాల్లో పర్యటిస్తూ రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం కంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలుపై సమాధానం చెప్పాలని చేర్యాల 12వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి శివగారి అంజయ్య డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట, సిరిసిల్ల ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించలేరని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలు, రైతులు, మహిళలు, యువత, నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అంజయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బెదిరింపులతో భయపెట్టాలని చూస్తే సహించేది లేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ తరఫున మరింత గట్టిగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షుడు చింతల పర్శరాములు, మాజీ కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ పచ్చిమడ్ల సిద్దిరాములు, మాజీ వార్డు అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూరపాటి మధుసూదన్, పాక బాలయ్య, పచ్చిమడ్ల సతీష్ (బాచి), పుల్లన్నగారి రాజు, బుడిగే సత్యనారాయణ, మాచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

◆ సిద్ధన్నపేటలో ఘనంగా పోషణ మాసోత్సవం



**నంగునూరు, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):-** పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని నంగునూరు తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. పోషణ అభియాన్‌లో భాగంగా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో సోమవారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు కత్తుల గంగా భవాని, కాచగోని లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ లింగం, ఏపీఎం శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి, గ్రామ సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ హరిత, పర్యవేక్షకురాలు రజిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు ఆరోగ్య కరమైన జీవనానికి పునాది పడుతుందని తెలిపారు. ముర్రు పాల(తల్లి మొదటి పాలు) ప్రాముఖ్యతను వివరించారు. శిశువు జన్మించిన వెంటనే లభించే ముర్రుపాలు శిశువుకు అవసరమైన పోషకాలు, రోగ నిరోధక శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో కార్యక్రమంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. పోషణ మాసోత్సవంలో భాగంగా తల్లులు, పిల్లలు, గ్రామస్తులకు ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం, గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవడం, పిల్లల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఐసీడీఎస్ అధికారులు, వైద్యులు, ముంద్రాయి సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో తల్లులు, పిల్లలు, గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లి ఆరోగ్యం -- శిశువు ఆరోగ్యం -- కుటుంబ ఆరోగ్యం -- సమాజ ఆరోగ్యం అనే లక్ష్యంతో పోషకాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.



## ప్రజావాణికి 2 దరఖాస్తులు





**ములుగు, సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంలో కొనసాగుతుండగా ప్రజల సౌకర్యార్థం ఆగస్టులో మండల కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించగా ప్రజల నుండి స్పందన అంతంత మాత్రం గానే కనిపిస్తోంది.ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తంగా 50 దరఖాస్తులు కూడా ప్రజల నుండి రాకపోవడం సమస్యలు సమసిపోయాయా లేక దరఖాస్తు చేసుకున్న పరిష్కారం కావట్లేదని ప్రజలు భావిస్తున్నారా అన్న సందేహం కలగక మానదు,సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెండు దరఖాస్తులు రాగా ఒకటి రెవెన్యూ,ఒకటి వ్యవసాయానికి సంబంధించి దరఖాస్తులు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో విషాదం.. డీజే ఆపరేటర్ మృతి



**గజ్వేల్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** గజ్వేల్ పరిధిలోని సింగాటం గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27న వినాయక నిమజ్జన సమయంలో ముందస్తు అనుమతి లేకుండా డీజే ఏర్పాటు చేశారు. డీజేను కొలుగూరు గ్రామానికి చెందిన బండారి దినేష్ (22), తండ్రి కృష్ణయ్య, నిర్వహిస్తున్నాడు. రాత్రి సుమారు 9 గంటల సమయంలో డీజే నిర్వహిస్తున్న దినేష్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు స్పందించి సీపీఆర్ చేసి, చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా 119వ జయంతి వేడుకలు




**గజ్వేల్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ బాయ్స్ హబ్‌లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సుద్దాల వంశీ, కోనేరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహోన్నత విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతతో పాటు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో భగత్ సింగ్ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ జీవిత చరిత్ర, ఆశయాలను అధ్యయనం చేసి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బేగరి చరణ్, డివిజన్ నాయకులు వంశీ, వినీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

జర్నలిస్టుల మౌన ప్రదర్శన

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ..

బహిరంగ క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) డిమాండ్

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): పరిగిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్–143) పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టులు మౌన ప్రదర్శన నిర్వహించారు. బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు





ప్లకార్డులతో ర్యాలీ చేపట్టి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి జర్నలిస్టులు, జర్నలిస్టు యూనియన్లపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, జర్నలిస్టు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) పరిగి డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేసే యూనియన్లను రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడడం సరికాదన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రజాప్రతినిధులు వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. జర్నలిస్టు యూనియన్లపై చేసిన రాజకీయ, అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. తమ డిమాండ్లపై స్పందించకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మౌన ప్రదర్శనలో పలువురు జర్నలిస్టులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో నూతన వీధిదీపాల ఏర్పాటు..

బీసీ, మందుల, ఖాన్ కాలనీల్లో సమస్యకు పరిష్కారం

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ప్రజల సౌకర్యార్థం వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ





తెలిపారు. వార్డులోని బీసీ కాలనీ, మందుల కాలనీ, ఖాన్ కాలనీల్లో వీధిదీపాలు కాలిపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, విద్యుత్ శాఖ సిబ్బందితో సమన్వయం చేసి కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి మరియు ప్రజల అవసరాల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.

అలాగే వార్డులో ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వీధిదీపాల ఏర్పాటు వల్ల కాలనీల్లో రాత్రి సమయంలో భద్రత పెరగడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## బాడీ బిల్డింగ్‌లో సురేష్‌కు ప్రథమ స్థానం

ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు

బోయిన్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): ఎన్టీఆర్ మెమోరియల్ బాడీ బిల్డింగ్ & మెన్స్ ఫిజిక్ ఛాంపియన్‌షిప్–2026లో ఓపెన్ బాడీ బిల్డింగ్ విభాగంలో 55 కిలోల వరకు వెయిట్ కేటగిరీలో ప్రథమ స్థానం సాధించిన బాలంరాయికి చెందిన ఏ. సురేష్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు. సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో సురేష్ ప్రతిభ కనబరిచి విజయం సాధించడం



పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. యువత క్రీడలు, బాడీ బిల్డింగ్ వంటి రంగాల్లో ఆసక్తి పెంచుకుని ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.సురేష్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కంటోన్మెంట్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు.

## అర్హత ఉన్న చేయూత పెన్షన్ ఇవ్వరా!

–10 ఏండ్లుగా పెన్షన్ కోసం ఎదురుచూపులు

–బుడిగజంగం భాగ్యమ్మకు పెన్షన్ మంజూరు చేయాలి

–అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్

తాండూరు సెప్టెంబర్ 28ప్రజా జ్యోతి : అర్హత ఉన్నా కూడా ప్రభుత్వం ద్వారా అందించాల్సిన (ఆసరా )చేయిత పెన్షన్ మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూరు నియోజక



వర్గం కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం రోజు తాండూరు పట్టణం మాణిక్ నగర్ కు చెందిన బుడగ జంగం భాగ్యమ్మకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ తాండూరు ఆర్డీవో కార్యాలయం జరిగిన ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ భర్త చనిపోయి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా ప్రభుత్వం ద్వారా అందాల్సిన( ఆసరా) చేయూత పెన్షన్ మంజూరు చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. లేని పోనీ సంబంధంలేని కారణాలు చూపిస్తూ 14వ వార్డు అభివృద్ధి అధికారి పింఛన్ నిలిపివేస్తున్నట్లు హెచ్చరించడం ఏమిటని ఆరోపించారు. దళితులంటే అధికారులకు ఎందుకు ఇంత చిన్నచూపు అని





ప్రశ్నించారు. 62 సంవత్సరాల వృద్ధురాలిని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే అధికారుల పైన ఆందోళన కార్యక్రమాలు చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ నాయకులు మోడెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు

– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం–




2026ను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాల గోడపత్రాలను సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల ఆరోగ్యం, భద్రత, డిజిటల్ అక్షరాస్యత, సామాజిక అనుసంధానం, చట్టపరమైన హక్కులు, సంక్షేమంపై వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై వేధింపుల నివారణపై అవగాహన, 29న తరతరాల మధ్య అనుబంధం, పరస్పర అభ్యాసం, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య పరిరక్షణ, వాకథాన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 1న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం–2007, నిబంధనలు–2011 ప్రకారం వయోవృద్ధులకు ఉన్న హక్కులు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధులపై నిర్లక్ష్యం, వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే 14567 వయోవృద్ధుల హెల్ప్‌లైన్‌ను, అత్యవసర పరిస్థితుల్లో 100 పోలీస్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధులకు గౌరవం, భద్రత, సహకారం అందించి వారి ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవనానికి తోడ్పడాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డీఆర్వో స్వర్ణలత, వయోవృద్ధుల సంక్షేమ అధికారి కాంతారావు, జెడ్పీ సీఈవో సుధీర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## యాంటీబయాటిక్స్ వినియోగంపై అవగాహనకు ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

"సురక్షిత ఔషధ వినియోగం ఆరోగ్యకర సమాజానికి పునాది"

రాంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం–2026 సందర్భంగా




కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో రాంపల్లి వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. "యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కొందాం" అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీలో ఫార్మసీ విద్యార్థులు ప్రజలకు యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించడం, సురక్షితమైన ఔషధ వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజల్లో ఔషధాల సురక్షిత వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ఆయన అభినందించారు. ర్యాలీలో విద్యార్థులు వివిధ అవగాహన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ రాంపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రజలను చైతన్యపరిచారు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్‌ను తీసుకోకూడదని, అవసరానికి మించి లేదా తప్పుగా వినియోగించడం వల్ల సూక్ష్మజీవులు మందులకు లొంగని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. అలాగే, వైద్యులు సూచించిన మందులను సూచించిన మోతాదులో, నిర్ణయించిన కాలవ్యవధి వరకు మాత్రమే ఉపయోగించాలని, ఇతరులు ఉపయోగించిన యాంటీబయాటిక్స్‌ను స్వయంగా తీసుకోకూడదని, మిగిలిపోయిన మందులను ఇతరులకు ఇవ్వకూడదని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమ ఇన్‌చార్జి ఐ. నాగరాజు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కేజీఆర్ విద్యార్థి మండలి సభ్యులు, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. ఎన్. శిల్పిక, డా. ఐ. నీలం, డా. పి. సింధూజ, బి. శ్రావంతి, టి. సుసాన్ సృజన, కె. కిషోర్, ఎస్. రాధిక, ఆర్. అంజలితో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ర్యాలీ విజయవంతం కావడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ మాట్లాడుతూ, ఫార్మసీ విద్యార్థులు ఔషధాలపై విద్యను అభ్యసించడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగాన్ని అరికట్టడం, సురక్షితమైన ఔషధ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు "సరైన ఔషధం సరైన మోతాదు సరైన సమయం సురక్షిత వినియోగం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొనడంతో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం2026 అవగాహన ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ , సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి





కార్యక్రమంలో 118 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా అధికారులు, సిబ్బంది 'మీ ప్రమాణం' మొబైల్ యాప్ ద్వారా హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఆర్వో స్వర్ణలత, జెడ్పీ సీఈవో సుధీర్‌తో పాటు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిష్యూ కల్చర్ అరటికి రూ.28 వేల రాయితీ

– జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ సత్తార్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 0(ప్రజా జ్యోతి): జిల్లాలో టిష్యూ కల్చర్ అరటి సాగును ప్రోత్సహించేందుకు సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ (ఎం ఐ డి హెచ్) కింద రైతులకు రెండేళ్ల పాటు రాయితీ అందిస్తున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఎ. సత్తార్ తెలిపారు. మొదటి ఏడాది ఎకరాకు రూ.16,800, రెండో ఏడాది రూ.11,200 చొప్పున మొత్తం రెండేళ్లకు ఎకరాకు రూ.28 వేల రాయితీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. టిష్యూ కల్చర్ మొక్కలను వినియోగించడం వల్ల తోటలో మొక్కల పెరుగుదల ఏకరీతిగా ఉండటంతో పాటు నాణ్యమైన పండ్లు, మంచి గెలలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన మొక్కలను నాటడం ద్వారా కొన్ని





వ్యాధుల వ్యాప్తి ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చన్నారు. పంట కోత ఒకే సమయంలో వచ్చే అవకాశం ఉండటంతో మార్కెటింగ్ సులభతరం అవుతుందని వివరించారు. అరటి సాగుకు మంచి నీటి పారుదల కలిగిన నేలను ఎంపిక చేసుకుని, నేల పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు. నాణ్యమైన టిష్యూ కల్చర్ మొక్కలను ఎంపిక చేసి సిఫార్సు చేసిన దూరంలో నాటడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించాలని తెలిపారు. కలుపు నివారణ, పిలకల తొలగింపు, మట్టి ఎగదీత, సమగ్ర సస్యరక్షణ చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. అరటి గెలలు ఏర్పడిన తర్వాత కవరింగ్ వంటి పద్ధతులతో నాణ్యతను కాపాడుకోవాలని, సరైన పరిపక్వత దశలో పంటను కోత కోసి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విక్రయించాలన్నారు. జిల్లాలో అరటి సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని ఎం.ఎ. సత్తార్ కోరారు.

## భూవివాదంలో ఇద్దరిపై దాడి: నలుగురు నిందితులు రిమాండ్

షాబాద్ సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి ) షాబాద్ గ్రామ శివారులో తేదీ 25.09.2026 నాడు రాత్రి 08:00 గంటల సమయంలో భూవివాదం నేపథ్యంలో వెంకటేశ మరియు చిన్న రాములు పై గొడ్డలి, కర్రలు మరియు రాయితో నిందితులు దాడి చేసినట్లు కేసు నమోదైంది. ఈ దాడిలో వెంకటేశ ఎడమ అరచేతికి లోతైన గాయం కాగా, చిన్న రాములు ఎడమ కంటి సమీపంలో గాయంతో పాటు శరీరంపై ఇతర గాయాలు ఏర్పడ్డాయి.భూవివాదం కారణంగా నిందితులు నర్సింలు, పెద్ద రాములు, అభిషేక్ మరియు అఖిల్ లు దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇట్టి కేసులో షాబాద్ పోలీస్ వారు నిందితులను అరెస్టు చేసి 28.09.2026 నాడు చేవెళ్ళ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.



# సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## కలెక్టరేట్, హెలిప్యాడ్, పరిసరాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన.. కలెక్టర్, సీపీ, సీఎం భద్రతా అధికారుల సమీక్ష..

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ): నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ నెల 30న కరీంనగర్‌కు రానున్న నేపథ్యంలో భద్రతా



ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సీఎం భద్రతా అధికారులు నూతన కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశీలించారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్, తెలంగాణ తల్లి విగ్రహం, నూతన కలెక్టరేట్ భవనం, సమావేశ మందిరం, జిల్లా కలెక్టర్ నూతన చాంబర్, పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సిపి, సీఎం భద్రతా అధికారులు పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక, కార్యక్రమాల నిర్వహణ, కాన్వాయ్ రాకపోకలు, తిరుగు ప్రయాణం వరకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రత, ప్రోటోకాల్, ఇతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటనకు ముందు నిర్వహించే అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ (ASL) సమీక్షలో భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ప్రోటోకాల్ తదితర అంశాలను సమీక్షించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

**పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి..**

సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన




విధులను సమన్వయంతో తూచా తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోగా ఏర్పాట్లను పూర్తి చేసి, ప్రతి అంశాన్ని పరిశీలించి ధ్రువీకరించాలని సూచించారు.
ఎలాంటి తప్పిదాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రత్యేకంగా రోడ్లు–భవనాలు, అటవీ, విద్యుత్, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కేటాయించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

**పటిష్ట బందోబస్తు: సీపీ గౌష్ ఆలం:**

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ వద్ద సీఎం స్వాగతం నుంచి తిరిగి హెలికాప్టర్ బయలుదేరే వరకు ప్రతి దశలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కాన్వాయ్, గౌరవ వందనం, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. విధులు కేటాయించిన రోప్ సిబ్బంది, రూట్ అధికారులు ప్రత్యేక అప్రమత్తతతో ఉండాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పోలీసు సిబ్బందికి సహకరిస్తూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, సీఎంవో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ అధికారులు ఎస్పీ రామచందర్‌రావు, డీఎస్పీలు దుర్శేటి రఘు చందర్, శ్యామ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలు

### క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కటింగ్.. ఘన సత్కారం

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలు భగత్‌నగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, అభిమానులు, కాలనీ వాసులు పెద్ద




సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోగా, సునీల్‌రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. 'లాంగ్ లివ్ సునీల్ అన్న', 'సునీల్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ అభిమానులు చేసిన నినాదాలతో క్యాంప్ కార్యాలయం మార్మోగింది. ప్రజల ఆశీస్సులు, పార్టీ కార్యకర్తల ప్రోత్సాహమే తనకు కొండంత బలమని సునీల్‌రావు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. వేడుకల్లో బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్పొరేటర్లు, యువజన సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులనుసత్వరం పరిష్కరించాలి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి ): ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం



పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డీఆర్ఓ స్వామి.. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా కలెక్టరేట్ సూపరింటెండెంట్ మాధవి, అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 126 అర్జీలు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలక కు 40 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు పారమిత విద్యార్థుల హరితహస్తం

### జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్ ఏర్పాటు

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): సామాజిక బాధ్యత, సేవాభావం, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా పారమిత ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ప్రకృతిని ఇంద్రియాల ద్వారా ఆస్వాదించేలా ప్రభుత్వ పాఠశాలలో జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాజెక్ట్ హెడ్, ఎకో క్లబ్ మెంటర్ లలిత్ మోహన్ సాహు, అనిల్ మార్గదర్శకత్వంలో 8వ తరగతి విద్యార్థులు కె. ఆరుష్, ఎం. ఆదిష్, ఈ. రితీష్, ఏ. శ్రీ వర్ధన్, జె. సాయి సన్విత్ నిధులు సమీకరించి ఈ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.సుమారు



200 మొక్కలను దృష్టిలోపం ఉన్న విద్యార్థుల పాఠశాలకు అందించారు. తులసి, లెమన్‌గ్రాస్, మల్లె, గులాబీ, పుదీనా, కరివేపాకు, వేప, తెల్ల కలువ తదితర ఔషధ, సుగంధ, సెన్సరీ మొక్కలను నాటారు. పక్షులు, సీతాకోకచిలుకలను ఆకర్షించే మొక్కలను కూడా ఎంపిక చేశారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు స్పర్శ, వాసన, శబ్దం వంటి ఇంద్రియాల ద్వారా ప్రకృతిని అనుభవించేలా గార్డెన్‌ను రూపొందించారు. ఇందులో భాగంగా 'టచ్ అండ్ ఫీల్' కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కల ఆకులను తాకడం ద్వారా వాటి లక్షణాలను తెలుసుకునే అవకాశం కల్పించారు. ప్రకృతి గీతాల ద్వారా మొక్కలు, పక్షులు, కీటకాలు పర్యావరణ సమతుల్యతలో పోషించే పాత్రను వివరించారు. అనంతరం విద్యార్థులతో సెన్సరీ గార్డెన్‌లో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ.. నిజమైన విద్య అంటే కేవలం పోటీల్లో విజయం సాధించడం మాత్రమే కాదని, కరుణ, మానవత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించడం కూడా అని అన్నారు. జీవవైవిధ్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే సందేశాన్ని విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా చాటారని పేర్కొన్నారు. దృష్టిలోపం ఉన్న పిల్లలు తమ ఇంద్రియాల ద్వారా ప్రకృతిని అనుభవించేందుకు ఈ సెన్సరీ గార్డెన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంత్రరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయకర్తలు శ్రీనాథ్, చంద్రసేన, ప్రాజెక్ట్ హెడ్, ఎకో క్లబ్ మెంటర్ లలిత్ మోహన్ సాహు, అనిల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## గౌడలకు కాటమయ్య కిట్లు వినియోగంపై శిక్షణ

మల్లాపూర్, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి: మండల కేంద్రంలో సోమవారం మండలంలోని గౌడ సంఘ సభ్యులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటమయ్య కిట్ల వినియోగం, వాటి ఉపయోగాలపై సభ్యులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇచ్చారు. గౌడ సంఘ సభ్యులందరూ కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సింధు, ఆమె సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కాటమయ్య కిట్ల శిక్షకులు పాల్గొన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు ముద్దం శరత్‌గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు మద్యం సత్యనారాయణగౌడ్, గొట్టిపడత సత్యగౌడ్, పెరుమాండ్ల అర్జున్‌గౌడ్, అలాల నరసయ్య, నాయని శేఖర్, ఏపూరి గంగారం, ఆకుల శ్రీనివాస్, గొట్టిపడుత శ్రీనివాస్, లక్ష్మీరాజం, రాజేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల చోరీని అరికట్టాలని కాంగ్రెస్ నిరసన

### కలెక్టరేట్ ఎదుట మోదీ, అమిత్‌షా, సీఈసీ దిష్టిబొమ్మల దహనం

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): ఓట్ల చోరీని అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్



చేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఇందిరాచౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నల్ల రిబ్బన్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఓటు హక్కును బలోపేతం చేసిన అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని, మోదీ, అమిత్‌షాలు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.
ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సంఘం వ్యవహారాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు. వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ ఓట్ల తొలగింపుపై రాహుల్‌గాంధీ గతంలో చేసిన ఆరోపణలు ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన అంశాలతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.వైద్యుల అంజన్‌కుమార్, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, ఆరెపల్లి మోహన్ తదితరులు మాట్లాడుతూ తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, ఎన్నికల సంఘం తీరుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### వరంగల్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని కిసాన్ సంఘ్ వినతి

మల్లాపూర్: సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి
రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మండల కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. రుణమాఫీకి అర్హత ఉన్న రైతులందరికీ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాలని, వివిధ కారణాలతో రుణమాఫీ అందని రైతులకు కూడా ప్రయోజనం కల్పించాలని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధరపై అదనంగా రూ.500 చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి, రైతులు పండించిన పంటలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా అందించాలని, గత మూడు సంవత్సరాలకు సంబంధించిన బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. భూమిలేని గ్రామీణ రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని తెలిపారు. రైతు బీమా, పంటల బీమా, పశువుల బీమా పథకాలను పునరుద్ధరించి ప్రతి రైతుకు రూ.5 లక్షల బీమా కల్పించాలని కోరారు. పోడు, అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుల పట్టా భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. మూసివేసిన చక్కెర కర్మాగారాలను పునఃప్రారంభించాలని, సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని రైతులకు అప్పగించాలని కోరారు. చెరకు టన్నుకు రూ.5 వేల ధర చెల్లించాలని తెలిపారు. వ్యవసాయ పనులకు ఉపయోగించే ట్రాక్టర్ ట్రాలీలకు ప్రత్యేక నిబంధనలు సడలించాలని కోరారు. పంట కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, తూకం వేసిన వెంటనే రైతులకు రసీదులు




ఇవ్వాలని కోరారు. కొనుగోలు ప్రక్రియను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పంట కోతలకు ముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. రైతులు పండించిన మొత్తం పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో ధాన్యం ఆరబెట్టుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద స్థలం కేటాయించాలని కోరారు. మార్కెట్ యార్డుల్లో కమీషన్, హమాలీ తదితర పేర్లతో రైతులపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల పంటలను గేటు వద్దే నమోదు చేసి తక్‌పట్టీలు అందించాలని కోరారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించాలని, పశుపోషణ చేసే రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కిసాన్ సంఘ్ నాయకులు కోరారు. కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: అదనపు కలెక్టర్ శ్రీరాములు

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో




ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరం కేసీఆర్ కాలనీ కు చెందిన యం.డి.అహ్మోదొద్దిన్ తాను వికలాంగుడినని, బి.కాం పూర్తి చేశానని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లె గ్రామానికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 290 , 291 లోని 8 గుంటల భూమి సాదా బైనామ ద్వారా కొనుగోలు చేశామని తమకు పట్టా చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారి పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలానికి చెందిన మాదాసు అమృత తమకు సంబంధించిన షెడ్డును ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి ఉపయోగించుకుని సెప్టెంబర్ నెలలో కొత్త కార్యాలయం ఓపెన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం వినియోగించుకోవడం కోసం తమకు ఎటువంటి కిరాయి 72590/– , కరెంట్ బిల్లు 2,69,547/– చెల్లించలేదని వీటిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పాలకుర్తి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

ధర్మారం,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్): పీపుల్స్ యువసేన 892/2025 సర్వ్ టు సొసైటీ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు షాహిద్ భగత్‌సింగ్ 119వ జయంతి వేడుకలను ధర్మారం పట్టణ కేంద్రంలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా పీపుల్స్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సంజీవరావు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన, సమాన అవకాశాలు, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే సందేశంతో "గంజాయి వద్దు.. గ్రంథాలయాలు ముద్దు", "మద్యం, మత్తు పదార్థాలను వీడండి.. మైదానాలకు చేరువకండి" అనే నినాదాలతో ధర్మారం పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పీపుల్స్ యువసేన సభ్యులు కొమురయ్య, తిరుపతి, సిద్ధు, మహేష్, నాగరాజు, రంజిత్‌తో పాటు సామాజిక కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

ఎలిగేడు, సెప్టెంబర్ 28:(ప్రజాజ్యోతి) పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సహకారం, గ్రామ ప్రజల ఆశీస్సులతో ర్యాకల్ దేవ్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ అన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొమ్మిది నెలల కాలంలో సుమారు రూ.40 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి



పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాత గ్రామపంచాయతీ భవనాన్ని తొలగించి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మాణం ప్రారంభించినము తెలిపారు. గ్రామంలో తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, రోడ్లు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, శానిటేషన్ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ రమాదేవి సంపత్ అన్నారు. అలాగే గత కొన్ని కొన్ని సంవత్సరాలుగా వైకుంఠధామం కు కరెంటు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతూ ఉంటే వారి అవసరాలను అర్థం చేసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకూడదని చొరవ తీసుకొని వైకుంఠ వైకుంఠ దామానికి నూతనంగా కరెంటు సాంక్షన్ చేయించినాము అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, ర్యాకల్ దేవ్ పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారం, ఆశీస్సులతో మరింత అభివృద్ధి సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## భగత్ సింగ్ ఆశలతో యువత ముందుకు సాగాలి

### సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

ఎలిగేడు సెప్టెంబర్ : 28 (ప్రజా జ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ




సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే భగత్ సింగ్ చేసిన త్యాగం, ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ దేశభక్తి, త్యాగం, ధైర్యం, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన నిబద్ధతను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. యువత విద్యతో పాటు దేశ సేవ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుక్క అశోక్ ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్ ఆశ వర్కర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు

## గణనాథుని నిమజ్జనంలో పాల్గొన్న డాక్టర్ మట్టా





**సత్తుపల్లి సెప్టెంబర్28(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరైనారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, అష్టైశ్వర్యాలు తో అభివృద్ధి చెందాలని, నిమజ్జన విషయంలో పలు జాగ్రత్తలు తీసుకొని, అవసరమైతే పోలీస్ సహాయ, సహకారాలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని పలు సూచనలు, సలహాలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల పార్టీ

## కార్యదర్శిగా కొండా జయరాజు ట్రెజరర్‌గా నీలాల నరసింహారావు





**సత్తుపల్లి సెప్టెంబర్28(ప్రజా జ్యోతి)** అధిష్టానం,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రామానగరం గ్రామానికి చెందిన కొండా జయరాజు కు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా, అదే గ్రామానికి చెందిన నీలాల నరసింహారావు కు ట్రెజరర్ గా, మండల పార్టీ అధ్యక్షులు సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి,ఇంత మంచి అవకాశాన్ని ఇచ్చినందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి, దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకుని వెళ్లి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్వార్థం లేకుండా పార్టీ కోసం పనిచేసి, అభివృద్ధి వైపు పయనించే విధంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

- చర్ల కళాశాలలో 90 దేశాల కరెన్సీల ప్రదర్శన





**చర్ల, సెప్టెంబర్ 28:(ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం వివిధ దేశాల కరెన్సీల ప్రదర్శన నిర్వహించారు. కళాశాలలోని టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల లైబ్రేరియన్ నవీన్ సౌజన్యంతో సుమారు 90 దేశాలకు చెందిన కరెన్సీలను ప్రదర్శనకు ఉంచారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యాటక రంగం ప్రాధాన్యతను వివరించారు. పర్యాటక రంగంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.లైబ్రేరియన్ నవీన్ వివిధ దేశాల కరెన్సీల ప్రత్యేకత, ప్రాముఖ్యత, వాటి విలువల గురించి విద్యార్థులకు వివరించారు. కరెన్సీల ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలు, పర్యాటక రంగంపై అవగాహన పెరిగే అవకాశం కలిగిందన్నారు.ఇటీవల ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బహుమతి సాధించిన చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఇర్పా నాగరాజును ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్లేడు గ్రామానికి బస్సు సౌకర్యం కోసం వినతిపత్రం

- అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి విజ్ఞప్తి



**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి:** సుబ్లేడు గ్రామానికి అదనపు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి ప్రజల రవాణా సమస్యను పరిష్కరించాలని కోరుతూ సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీజకు సోమవారం గ్రీవెన్స్ డే లో వినతిపత్రం అందజేశారు. కరోనా వ్యాధికి ముందు. ఖమ్మం నుండి రఘునాథ పాలేం గ్రామానికి రోజుకు నాలుగు నుంచి ఐదు బస్సు సర్వీసులు నడిచేవని, ప్రస్తుతం రెండు సర్వీసులు మాత్రమే అందుబాటులో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమితి ప్రతినిధులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం.ఖమ్మం నుండి రఘునాథపాలెం. గ్రామానికి నడుస్తున్న రెండు సర్వీసులు కూడా ప్రజలకు అనుకూలమైన సమయాల్లో లేకపోవడంతో ఉద్యోగులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, ఖమ్మం వెళ్లే రోగులు, చుట్టుపక్కల ఉన్న ,మెడిదపల్లి, సుబ్లెడ్ హాస్నాబాద్, లక్ష్మిదేవిపల్లి తండా, రేఖ్య తండా, గోనే తండా,గ్రామ ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర ప్రయాణాలకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగా అదనపు బస్సు సర్వీసులు నడపాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన సంయుక్త కలెక్టర్ శ్రీజ సమస్యపై స్పందించి ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. గ్రామ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. అనంతరం మండల సాధన సమితి ప్రతినిధులు ఖమ్మం ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్, డిపో మేనేజర్, డిపో పర్యవేక్షకుడు తదితర అధికారులకు కూడా వినతిపత్రాలు అందజేసి సుబ్లేడు గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుబ్లేడు మండల సాధన సమితి అధ్యక్షుడు భూక్య వీరన్న, ప్రధాన కార్యదర్శి వశపంగు వీరన్న, కార్యవర్గ సభ్యులు పోలేపంగు బాలరాజు, కూరపాటి విజయకుమార్, కాసం వెంకటేశ్వర్లు, గంధసిరి సత్యనారాయణ, మూడు కిషన్, తాళ్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- యువతే దేశ భవిష్యత్తు.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- విద్యార్థులకు అవగాహన.. ప్రతిజ్ఞ, మానవహారం



**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి:** మాదకద్రవ్యాలకు అలవాటుపడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని. పిండిప్రోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. యువత ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా జీవిస్తూ విద్య, నైపుణ్యం, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించినప్పుడే సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆధ్వర్యంలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలన, ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఏర్పడే అలవాట్లు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు చదువుపై ఆసక్తి తగ్గడం, ప్రతిభను కోల్పోవడం, కుటుంబ సంబంధాల్లో సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సూచనలను పాటించాలని కోరారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన**

తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య పర్యవేక్షకురాలు పి. ప్రేమలత, ఆరోగ్య సిబ్బంది సంధ్యారాణి, సరోజ, ధనమ్మ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. మత్తు పదార్థాల వినియోగం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, నిత్య వ్యాయామం, తగినంత విశ్రాంతి వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ క్రమబద్ధమైన జీవన విధానాన్ని అనుసరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు.కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి పి.



నారాయణరావు మాట్లాడుతూ యువత తమ శక్తిసామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, జాతీయ సేవా పథకం స్వచ్ఛంద సేవకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. "మత్తుకు దూరం.. ఆరోగ్యానికి దగ్గరం.. మాదకద్రవ్య రహిత యువతే దేశానికి బలమైన పునాది" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

దానవాయిపేట

## జాతరకు స్థలం కేటాయించాలి

- అధికారులకు గ్రామస్తుల వినతిపత్రం అందజేత






**చర్ల, సెప్టెంబర్ 28 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామంలో సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల గద్దెలు, ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ దానవాయిపేట గ్రామస్తులు సోమవారం చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దానవాయిపేట గ్రామస్తులు చర్ల తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీఓ ఈదయ్యతో పాటు ప్రజావాణి అధికారులకు తమ సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస్‌రావు పాల్గొని గ్రామస్తులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దానవాయిపేటలో కొలువైన వనదేవతలు శ్రీ సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతలకు సుమారు 20 ఏళ్లుగా ప్రతి రెండేళ్లకోసారి ఘనంగా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు మారుమూల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం జాతర నిర్వహిస్తున్న స్థలం సరిపోవడం లేదని తెలిపారు.గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను పరిరక్షిస్తూ భవిష్యత్‌లో జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆర్.కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల గద్దెలు, ఆలయ నిర్మాణానికి కేటాయించాలని అధికారులను కోరారు. ప్రభుత్వ భూమిని పరిశీలించి ఆలయ నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస్‌రావు, దానవాయిపేట రూంజా రాజా, వార్డు సభ్యురాలు కణితి రజిని, కారం మహి, పాయం ప్రియ, నూప లక్ష్మి, నూప గంగమ్మ, కుంజ జోగమ్మ, కారం గంగమ్మ, రూప రాజమ్మ, పోడియం అక్కమ్మ, కొరస నాగమణి, సోయం ముత్యాల అక్క, సవలం సావిత్రి, మల్లం సుశీల, నాగమణి, సమ్మక్క, శ్యామల, కాక లక్ష్మి, నరసమ్మ, నూపా రమ్య, కారం కావ్య, ఇర్ప అన్నపూర్ణ, రమాదేవి, పాయం గీత, నూపా సీతారామయ్య, నాగేశ్వరరావు, కారం లక్ష్మణ్‌తో పాటు దానవాయిపేట గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టు తప్పితే.. ప్రమాదమే!

- విద్యార్థులంటే అంత అలుసా?
- కూలీలా.. విద్యార్థులా!
- విద్యార్థులను బొలెరో ట్రాలీలో తరలిస్తున్న వైనం
- ఇల్లందులో విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వహణ
- ఇష్టానుసారంగా విద్యార్థులను తరలించడం ఏమిటని ప్రశ్నలు
- ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు!
- క్రీడా ప్రాంగణంలో విద్యార్థులచే వెట్టిచాకిరి?
- టెంట్లను తీస్తున్న చిన్నారి చేతులు!
- నిర్వాహకుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు





**ఇల్లందు, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** చిన్నారి చేతులతో పెన్నులు పట్టాల్సింది పోయి వారితో టెంట్లను తీయిస్తున్న ఘటన కండ్లకు కనిపిస్తుంది. అంతేకాకుండా వారితో టెంట్ కు సంబంధించిన



కర్రలను, టెంట్ కు ఉపయోగించే రాడ్లను, కుర్చీలను సైతం ఆ చిట్టి చేతులతో మోయించటం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బావి తరానికి బంగారు బాటలు వేయాల్సిన చిన్నారులచే ఇలా పనులు చేయించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా విద్యార్థుల భద్రత విషయంలో నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎక్కడా కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇల్లందులో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించిన సందర్భంగా వారిని బొలెరో ట్రాలీలో తరలించిన ఘటన చర్చనీయాంశంగా మారింది. చిన్నారుల భద్రతను పక్కనపెట్టి ఇష్టానుసారంగా తరలించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ వాహనం పట్టు తప్పితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కూలీలా.. విద్యార్థులా?**

క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను సురక్షితమైన వాహనాల్లో తరలించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంటుంది. అయితే ఇందుకు భిన్నంగా బొలెరో ట్రాలీలో విద్యార్థులను ఇష్టానుసారంగా తరలించడం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను ఇలా తరలించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు.

**పట్టు తప్పితే.. పెను ప్రమాదమే**

ట్రాలీలో విద్యార్థులను తరలించే సమయంలో వాహనం పట్టు తప్పినా, అకస్మాత్తుగా బ్రేకులు వేసినా చిన్నారులు కిందపడే ప్రమాదం ఉంటుంది. రహదారిపై ప్రయాణించే సమయంలో ఇతర వాహనాలు ఢీకొనే అవకాశం కూడా లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం సరికాదని అంటున్నారు.

**క్రీడల పేరుతో భద్రతకు తిలోదకాలు?**

విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమే అయినప్పటికీ, అందుకు వచ్చే విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇల్లందులో జరిగిన క్రీడా కార్యక్రమంలో విద్యార్థుల తరలింపు విధానం మాత్రం నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేలా ఉందని పలువురు అంటున్నారు.

**క్రీడా ప్రాంగణంలో చిన్నారులతో పనులు?**

ఇదే కార్యక్రమానికి సంబంధించిన మరో అంశం కూడా చర్చకు వస్తుంది. క్రీడా ప్రాంగణంలో క్రీడలు పూర్తయినా అనంతరం ఆ స్థలంలో ఉన్న స్టేజి, స్టేజి పరిసర ప్రాంతాల్లో విద్యార్థులతో టెంట్లను తొలగించే పనులు చేయించిన దృశ్యాలు కనిపించాయని స్థానికులు చెబుతున్నారు. చదువుకోవాల్సిన, క్రీడల్లో పాల్గొనాల్సిన చిన్నారుల చేతులతో ఇటువంటి పనులు చేయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**వెట్టిచాకిరీ చేయించడంపై విమర్శలు!**

విద్యార్థులను క్రీడా కార్యక్రమాలకు తీసుకొచ్చి, అనంతరం టెంట్లు తొలగించడం, ఇతర పనుల్లో నిమగ్నం చేయడం సరైన విధానం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు కూలీలు కాదని, వారితో శారీరక శ్రమ చేయించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు?**

విద్యార్థుల భద్రత విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా రవాణా విషయంలో నిబంధనలకు అనుగుణంగా వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉంది. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా అధికారులు, నిర్వాహకులు ఇప్పటికైనా విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**నిర్వాహకుల తీరుపై సర్వత్రా విమర్శలు**

క్రీడా పోటీల పేరుతో విద్యార్థులను ప్రమాదకరంగా తరలించడం, కార్యక్రమం అనంతరం వారితో టెంట్లు తొలగించే పనులు చేయించడం వంటి అంశాలు వెలుగులోకి రావడంతో నిర్వాహకుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భద్రత విషయంలో రాజీపడకుండా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత**

క్రీడా పోటీలు నిర్వహించడం ఎంత ముఖ్యమో, వాటికి హాజరయ్యే చిన్నారులను సురక్షితంగా తీసుకురావడం, తీసుకెళ్లడం అంతకంటే ముఖ్యమని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇలా విద్యార్థులను విద్యార్థులుగా కాకుండా వారితో టెంట్లు తీయించడం, టెంట్లకు సంబంధించిన రాడ్లను తొలగించడం, టెంట్లను మరవడం మల్టీ పనులు చేయించడం సరికాదని, భవిష్యత్తులో మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రకృతి పరిరక్షణతోనే బాధ్యతాయుత పర్యాటకం

- జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తుల
- అనంతగిరిలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అనంతగిరిలోని మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చెందిన





సుమారు 150 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పర్యాటక ప్రాంతాల ప్రాధాన్యత, ప్రకృతి- పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం, బాధ్యతాయుతమైన పర్యాటకంపై అవగాహన కల్పించారు. ఫ్రెండ్స్ అఫ్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో పాముల ప్రదర్శన ఏర్పాటు చేసి, పాముల ప్రాముఖ్యత, సంరక్షణ, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థినులను శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, మూసీ నది పుట్టిన ప్రదేశం, అనంతగిరి ఎకో-అర్బన్ పార్క్, వెళ్లి వ్యూ పాయింట్ తదితర పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లారు. అనంతగిరి అటవీ ప్రాంతంలో నేచర్ వాక్ నిర్వహించి అడవుల ప్రాధాన్యత, జీవవైవిధ్యం, ప్రకృతి వనరుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తుల మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పర్యాటకం - ఆరోగ్యకరమైన అడవులు- అభివృద్ధి చెందిన సమాజం" అనే సందేశంతో పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడంతో పాటు ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఇన్‌ఛార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. నాగేశ్వర్ రావు, సోషల్ వర్కర్ కె.వి.ఎం. వెంకట్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం ఆదిలాబాద్ రీజియన్ లో మరిన్నిబోర్డింగ్ పాయింట్లు

### రీజియన్ మేనేజర్ విజయ బాను

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):
ప్రయాణికుల సౌకర్యార్థం ఆ దిలాబాద్ రీజియన్ లో మ రిన్ని బోర్డింగ్ పాయింట్ లు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఆ దిలాబాద్ రీజియన్ మేనేజ ర్ డి.విజయభాను తెలిపారు.ముందస్తు రిజర్వేషన్ చేసుకొనే ప్రయాణికుల కొ రకు ఉమ్మడి ఆదిలాబాద్



జిల్లాలోని 6 డిపోల లోని బ స్సులు హైదరాబాద్, సికిం ద్రాబాద్ కు వెళ్ళు వాటికి డి పోల వారిగా మరిన్ని బోర్డిం గ్ పాయింట్లు (బస్సు ఎక్కే స్టేజిలు) ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు ఉదాహరణకు ఓ ప్ర యాణికుడు ముందస్తు రిజ ర్వేషన్ ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ కు చేసుకుంటే, ఆప్రయాణికుడు ఎక్కే స్థ లం, కె సి బి గార్డెన్ దగ్గర కావాలంటే, డ్రైవర్ కి ఫోన్ చేసి ఎక్కేవారు. కాని ఇపు డు డ్రైవర్ టిమ్ మిషన్లోనే ఆ బోర్డింగ్ పాయింట్ డి స్ప్లేలో అమ్మైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నా రు. ఈ సౌకర్యం వల్ల ప్రయా ణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి ఇంటి దగ్గర ఉన్న స్టేజి నుండే బస్సు ఎ క్కే సౌకర్యం కలిగిస్తున్నామ ని అన్నారు.డిపోల వారిగా బోర్డింగ్ పాయింట్లను ఏ ర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఆదిలాబాద్ డిపో పరిదిలో రిమ్స్ హాస్పి టల్, కెసిబి గార్డెన్, మావల నుండి హైదరాబాద్ కు. హైదరాబాద్ నుండి బోయి నపల్లి, సుచిత్ర x రోడ్, కొంప ల్లి, మేడ్చల్,ఆదిలాబాద్ కు అని ఆయన వివరించారు. నిర్మల్ నుండి హైదరాబాద్, మంచిర్యాల x రోడ్ (చౌర స్తా),హైదరాబాద్ నుండి ని ర్మల్ వరకు బోయిన్ పల్లి, సుచిత్ర) X–రోడ్, కొంపల్లి, మేడ్చెల్, (హైదరాబాద్ నుం డి భైంసా, బోయిన్ పల్లి, సు చిత్ర x రోడ్, కొంపల్లి, మెడ్చ ల్,మంచిర్యాల నుండి హైద రాబాద్, సిసిసీ – X రోడ్, చె న్నూర x–రోడ్,ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్, సోమ గూడెం,హైదరాబాద్ నుండి ఆసిఫాబాద్) మంచిర్యాల/ ఉట్నూర్, తిరుమలగిరి x. రోడ్, ఆల్వాల్, హాకింపేట్, శామీర్ పేట్ వరకు బోర్డింగ్ పాయింట్ లు ఏర్పాటు చే సినట్లు వివరించారు. ఈ సౌ కర్యాన్ని సద్వినియోగ పరు చుకొని ప్రయాణికులు మ రింత సౌకర్యవంతముగా, సురక్షితముగా, సుఖవంత ముగా ప్రయాణాలు చేయా లని కోరారు.

## నిరుద్యోగులకు
# తీపికబురు

మొదటిపేజీ తరువాయి..

పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రకటించిన తేదీలను గమనించి తమ ప్రిపరేషన్‌ను అందుకు అనుగుణంగా కొనసాగించాలని కమిషన్ సూచించింది. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్–××) పోస్టుల భర్తీకి సంబంధించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షను అక్టోబర్ 24వ తేదీన నిర్వహించనున్నారు. ఈ కేటగిరీలో 20 పోస్టులు ఉన్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోనే అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుల నియామక పరీక్ష అక్టోబర్ 26వ తేదీన జరగనుంది. ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష కూడా సీబీటీ విధానంలోనే నిర్వహిస్తారు. ఈ విభాగంలో 19 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడినట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉన్న సమాచారం చెబుతోంది. రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) పోస్టులకు సంబంధించిన నియామక పరీక్షను 2 రోజుల పాటు నిర్వహించనున్నారు. నవంబర్ 6, 7వ తేదీల్లో సీబీటీ విధానంలో పరీక్షలు జరుగుతాయి. ఈ కేటగిరీలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు పరీక్ష తేదీలను దృష్టిలో ఉంచుకుని సబ్జెక్టుల వారీగా ప్రిపరేషన్‌ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. పాఠశాల విద్యాశాఖలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈఓ)/గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–× పోస్టులకు సంబంధించిన పరీక్షలను నవంబర్ 12, 13వ తేదీల్లో నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ పరీక్ష కూడా కంప్యూటర్ ఆధారిత విధానంలోనే ఉంటుంది. ప్రస్తుతం టీజీపీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించింది.

# ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

## డిసిసి అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్

### ఎస్ ఐ ఆర్ అవకతవకల పై కాంగ్రెస్ మహాధర్నా
### జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి భారి ర్యాలీ
### కలేక్టరేట్ వద్ద బైటాయింపు
### ఈసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
### సి ఈ సి జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టి బొమ్మ దహనానికి యత్నం
### అడ్డుకున్న పోలీసులు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి): భారత ఎన్నికల సంఘం ప నితీరు, ఓటర్ల జాబితా సవ రణలో చోటుచేసుకుంటున్న పరిణామాలకు



నిరసనగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాద వ్ నాయకత్వంలో సోమవా రం భారీ నిరసన ర్యాలీ, ధ ర్నా నిర్వహించారు.ర్యాలీ ప్రారంభమయ్య ముందు ముఖ్య నాయకులతో కలిసి గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్ర హా లకు పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాల యం నుంచి వందలాది మం ది కాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలతో డా. నరేష్ జాద వ్, మాజీ ఎంపీ సోయం బా బూరావు, ఆదిలాబాద్ ని యోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీ నివాస్ రెడ్డి, బోథ్ నియోజ కవర్గం ఇంచార్జ్ ఆడే గజేంద ర్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అ ల్లూరి సంజీవరెడ్డి, ఆదిలా బాద్ మార్కెట్ చైర్మన్ శ్రీకాం త్ రెడ్డి లతో కలిసి వందల మంది కార్యకర్తలతో ర్యాలీ గా జిల్లా కలెక్టర్ కార్యాల యం వైపు బయలుదేరారు. అనంతరం కలెక్టర్ కార్యా ల యం ఎదుట బైఠాయించి ధ ర్నా నిర్వహించారు. కేంద్ర ఎ న్నికల సంఘం తీరుపై నిర సన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు “జ్ఞానేష్ కుమా ర్ రాజీనామా చేయాలి”, “ఓ ట్ చోర్ గద్దే ఛోడ్”, మోదీ డౌ న్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నిక ల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీ తనం, ఓటర్ల హక్కుల పరిర క్షణకు ఎన్నిక ల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. ఇటీవ ల ఒక పత్రిక లో ప్రచురించి న పరిశోధనా త్మక కథనం ప్రకారం, ఎన్ని కల కమిషన ర్ సుఖర్ సింగ్ సంధు, డా. వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎ న్నికల సంఘం నిర్ణయాలు, ఆదేశాలపై అధి కారికం గా అభ్యంతరా లు నమోదు చేసినట్లు నివేదిం చబడింద ని డా. నరేష్ జాదవ్ పేర్కొ న్నారు. ఈ అభ్యంతరాలు ఓటర్ల నమోదు, పేర్లతొలగిం పు— పునరుద్ధరణ, ఫామ్ ఓ ఆర్ఎం –6 మార్పులు, ఓట ర్ల డేటాబేస్ నిర్వాహణ వం టి కీలక అంశాలకు సంబం ధించినవిగా నివేదించబడ్డా యని తెలిపారు. అదే సమ యంలో, ఎన్నికల సంఘం మాత్రం సర్ సహా తుది నిర్ణ యాలన్నీ కమిషన్ సభ్యుల ఆమోదంతో, ఏకగ్రీవంగా తీ సుకున్నవేనని స్పష్టం చేసిం దని డా. నరేష్ జాదవ్ తెలి పారు. ఎన్నికల సంఘం లో ని ఇద్దరు కమిషనర్లు పలు సందర్భాల్లో అభ్యంతరాలు నమోదు చేసినట్లు నివేదిక లు వెలువడటం ప్రజల్లో సహజంగానే అనుమానా లు, ఆందోళనలకు దారితీ స్తోంది అని ఈ పరిణామాల పై ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో ప్రజలకు వి వరణ ఇవ్వాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్ని కల సంఘంపై ఉంది” అని డా. నరేష్ జాదవ్ అన్నారు. ప్రస్తుతం కొనసా గుతున్నసర్ ప్రక్రియలో 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ము సాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా తనకు తెలియకుండా ఓటర్ల జాబి తా నుంచి తొలగించబడకూ డదని, ప్రతి ఓటరుకు తగిన నోటీసు, తనవాదన వినిపిం చే అవకాశం, సవరణ, అ ప్పీల్‌కు సమర్థవంతమైన విధానం ఉండాలని,ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది” అని ఆయన అ న్నారు.

**జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి:**



ఎన్నికల సంఘం విశ్వసనీ యత, సంస్థాగత స్వతంత్ర త, ప్రజల విశ్వాసాన్ని కాపా డేందుకు ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చే యాలని డా. నరేష్ జాదవ్ డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషనర్ల మధ్య నమోదైన ట్లు నివేదించబడిన అభ్యం తరాలు, సంబంధిత ఫైళ్లు, అంతర్గత నోట్లు, సమావేశా ల మినిట్స్‌ను చట్టపరమైన పరిమితులకు లోబడి పార దర్శకంగా వెల్లడించాలని, సర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు—పునరుద్ధరణ విధానంపై స్వతంత్ర సమీక్ష నిర్వహించాలని కోరారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల సంఘా నికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తు న నినాదాలు చేస్తు ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు కార్యకర్తలు ప్ర యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యక ర్తల మధ్య కొంతసేపు తోపు లాట చోటుచేసుకుంది. దీం తో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంత రం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించ డం జరిగింది ఓటర్ల హక్కు ల పరిరక్షణ, సర్ ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల సం ఘం జవాబుదారీతనం వం టి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బం దారి అనూష సతీష్, బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జైనథ్ మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చై ర్మన్ కొమరం సత్యవతి కోటే ష్, బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు ఖిజర్ పాషా, ఎస్సీ వి భాగం చైర్మన్ పరమేశ్వర్, ఎస్టీ విభాగము రాష్ట్ర ఉపా ధ్యక్షులు సేద్మకి ఆనంద్ రా వు, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్న పూర్ణ, ఎన్ ఎస్ యు ఐ అ ధ్యక్షులు కపిల్, సేవాదల్ జి ల్లా అధ్యక్షులు మోతిరామ్, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షు లు షాహిద్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బూరుగుల మల్లేష్,యూత్ కాంగ్రెస్ ఆది లాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు నాహిద్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు రూపే ష్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు పో తా రెడ్డి, ఉపాధ్యక్షులు అనీ ష్ గుడాల, అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రెటరీలు , సెక్రటరీ లు, మండల కాంగ్రెస్ అధ్య క్షులు, మున్సిపల్ కౌన్సిల ర్లు, టౌన్ కాంగ్రెస్ నాయకు లు, వివిధ విభాగాల ప్రతిని ధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, సేవాద ళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 6న ఛలో ఉస్మానియా యూనివర్సిటీ

## ఎంఎస్పీ జాతీయ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలి: రాగల్ల ఉపేందర్ మాదిగ

ఎల్బీనగర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)
అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న ఎంఎస్పీ జాతీయ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపుని చ్చారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ



విద్యార్థులను శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా, నిర్మాణాత్మ కంగా బలోపేతం చేసి విద్యార్థి ఉద్యమాన్ని మరింత శక్తివంతం చేయాలని ఆయన అన్నారు. హయత్‌నగర్ మండల కేంద్రంలోని సిటిజన్ కమ్యూనిటీ హాల్‌లో ఎంఆర్పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన సోమవారం ఎంఆర్పీఎస్ , ఎంఎస్పీ , అనుబంధ విభాగాల జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాటం సాగిందని, అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు.
ఎస్సీ వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాల్లో లభించే అవకాశాలను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకునేలా మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మేధస్సు, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం విద్యార్థి ఉద్యమాలు బలహీనంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థి లోకానికి నాయకత్వం వహించేలా ఎంఎస్పీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమస్యలు, అన్యాయాలపై బలమైన పోరాటాలు నిర్మించేందుకు డిగ్రీ, పీజీ, జూనియర్ కళాశాలల్లో ఎంఎస్పీ నూతన కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థి ఉద్యమాన్ని విస్తృతం చేయాలని కోరారు. కుల వివక్ష, పేదరికం, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం బలమైన ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను చైతన్యప రుస్తూ ఎంఆర్పీఎస్ , ఎంఎస్పి తో పాటు అనుబంధ విభాగాల కమిటీలను పూర్తి చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎంఆర్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా మాదిగ, ఎంఎస్పి ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇంచార్జి ఎర్ర రవీందర్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ, శంకర్ రావు మాదిగ, రత్నం మాదిగ, చిట్టిబాబు మాదిగ, శామ్లెట్ గణేష్ మాదిగ, హేమంత్ గుప్త, కడిగళ్ల ప్రవీణ్ మాదిగ, బ్యాతల శివ మాదిగ, ఎంఆర్పీఎస్ నియోజకవర్గ కో–ఇంచార్జి సతీష్ మాదిగ, హయత్‌నగర్ అధ్యక్షులు శివ మాదిగతో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ‘సర్’పై స్పష్టత ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని టీపీసీసీ మహైశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్ర వ్యవస్థలో పారదర్శకత ఉండాలని కానీ ప్రస్తుతం ఈసీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఇంతటి హీనానికి పాల్పడిన సీఈసీ మరొకరు లేరని అన్నారు. పలు రాష్ట్రాల్లో సర్ పేరుతో గెలవాల్సిన పార్టీ గెలవకుండా ఈసీ కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. కొన్నేళ్లుగా దేశంలో ఓట్ల చోరీ, సీట్ల చోరీ జరుగుతోందని అన్నారు. మోదీ, అమిత్ షాలకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదని, ఎప్పటికీ బీజేపీయే అధికారంలో ఉండాలని వారు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, అమిత్ షాకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉ ండదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దిమ్మతిరిగే ఫలితం వస్తుందని చెప్పారు. ఉపఎన్నిక ఫలితం ఎవడు కొడితే మైండ్ బ్లాక్



అవుతుందో అలా ఉంటుందని దానం పేర్కొన్నారు. ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఓటు చోరీ చేస్తోందని, ఎంపీ ఎన్నికలో కిషన్ రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఈసీ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. సర్ పేరిట 70ఏళ్ల ప్రజాస్వామ్య స్ఫూర్తిని కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అపహాస్యం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు ఇప్పటికే అనేక ఆధారాలను బహిర్గతం చేశాయని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయడం లేదని ఆక్షేపించారు. ఇప్పటికైనా ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నెక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ర్యాలీని ప్రారంభించారు.
కేంద్రంలోని నరేంద్ర మోదీ, అమిత్ షాల వైఖరితో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు వ్యవహరిస్తూ బీజేపీకి అనుకూలంగా మారిందని విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికత లోపించిందని ఓటర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా వ్యవహారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల పనితీరుపై అధికారుల్లోనూ అసంతృప్తి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతోందన్నది కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆరోపణగా పేర్కొన్నారు. బిహార్‌లో ఆర్జేడీ, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల వెనుక ఎన్నికల సంఘం మోసపూరిత వైఖరి ఉందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత మీనాక్షి నటరాజన్ గెలవాల్సిన రాజ్యసభ స్థానాన్ని కూడా కుట్రపూరితంగా కోల్పోయేలా చేశారని విమర్శించారు. ఓట్ల అక్రమాల ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతోందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర పార్టీ నేతలు పేర్కొన్నారు.

## రీసర్వేతోనే
# భూసమస్యలకు చెక్..

మొదటిపేజీ తరువాయి..

ంవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహించిన తర్వాత మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. వనపర్తిలో రెవెన్యూ అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా తొలి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్ర భూ సర్వే చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా నక్షాలు అందుబాటులో లేని మరో 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి చెప్పారు. సర్వే పూర్తి అయిన తర్వాత భూ యజమానులకు భూమికి సంబంధించిన వివరాలను మరింత స్పష్టంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రీసర్వేను రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో రీసర్వే పూర్తయిన అసైన్డ్ భూములకు సంబంధించిన రైతులకు పట్టాదార్ పాస్‌బుక్కులు అందించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చుతోందని పొంగులేటి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలో అదనపు రోవర్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. జిల్లాల అవసరాలకు అనుగుణంగా వాటిని కేటాయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయ ప్రచారాలకు దూరంగా ఉండి ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా పనిచేయాలని సర్వేయర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రెవెన్యూ రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి సమస్యలను సమగ్ర సర్వే ద్వారా పరిష్కరించే అవకాశం ఉ ందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను కూడా గుర్తించి.. నిబంధనల ప్రకారం సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులకు సంబంధించి గతంలో స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇకపై సర్వే ద్వారా ప్రతి ఆస్తి విస్తీర్ణం, హద్దులు వంటి వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరచనున్నట్లు చెప్పారు. ధరణి వ్యవస్థ కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ భూ భారతి ద్వారా మరింత పారదర్శకమైన భూ రికార్డుల వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, మ్యాప్, జియో కోఆర్డినేట్స్ వంటి వివరాలు అందుబాటులో ఉంటే భవిష్యత్తులో హద్దులు, యాజమాన్యానికి సంబంధించిన వివాదాలను తగ్గించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967